షార్ట్‌సర్క్యూట్‌తో రెండు నివాస ఇండ్లు దగ్ధం

నవతెలంగాణ-లింగంపేట్

విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో రెండు నివాసపు ఇండ్లు దగ్ధమవగా.. లక్షలాది రూపాయల ఆస్తినష్టం వాటిల్లినట్టు బాధితులు తెలిపారు. ఈ ఘటన మండల కేంద్రంలోని పాతపోలీస్‌స్టేషన్ సమీపంలో మంగళవారం రాత్రి సమయంలో చోటుచేసుకుంది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. స్థానికుల వివరాల ప్రకారం.. లింగంపేట్ గ్రామానికి చెందిన గుండా బాలకిషన్, గుండా స్వామి పాత పోలీస్ స్టేషన్ సమీపంలోని తమ పెంకుటింట్లో నివసిస్తున్నారు. మంగళవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ప్రమాదవశాత్తు ఇంట్లో షార్ట్ సర్క్యూట్ తగిలి అంటుకున్నాయి. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. ఫైర్‌ఇంజిన్‌కు సమాచారం ఇవ్వగా.. వారు వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఇరు కుటుంబాల వారు ఆ సమయంలో బంధువుల పెండ్లికి వెళ్లారు. సమాచారంతో హుటాహుటిన తిరిగి వచ్చారు. రెండు ఇండ్లల్లోని దుస్తులు, నిత్యావసర సరుకులు, వస్తువులు కాలి బూడిద అయ్యాయి. దీంతో సుమారు 5 లక్షల వరకు ఆస్తినష్టం వాటిల్లినట్టు బాధితులు వాపోయారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

రైతు వేదిక డోర్లు ధ్వంసం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఎర్రపాడు గ్రామంలోని రైతు వేదిక డోర్లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు ఏ ఓ నర్సింలు బుధవారం తెలిపారు. ఉదయం విధులకు వెళ్లేసరికి రెండు డోర్లు ధ్వంసమై ఉన్నాయని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారని గమనించి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



డోర్‌ను ధ్వంసం చేసిన దుండగులు



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న పలువురు

కామారెడ్డి జిల్లా కేంద్రాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చాలి

- ఎన్నికల హామీ మేరకు ఎమ్మెల్యే సొంత నిధులతో స్కూళ్లను అభివృద్ధి చేయాలి
- విద్యార్థి సంఘాల ఐక్య వేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు
- షబ్బీర్‌అలీ, కేవీఆర్ ప్రొటోకాల్ పేరిట వివాదాలు తీసుకురాకుండా కలిసి అభివృద్ధి చేయాలని హితవు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రాన్ని ఎడ్యుకేషనల్ హాఫ్ గా మార్చాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా విద్యారంగాన్ని మరింత పటిష్టం చేయాలని అన్నారు. విద్యార్థి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన వక్తలు మాట్లాడుతూ సౌత్ క్యాంపస్‌ను కామారెడ్డి జిల్లా యూనివర్సిటీగా ఏర్పాటు చేయాలనీ, ఇంజనీరింగ్ , పాలిటెక్నిక్ , ఐటిఐ, మెడికల్, నర్సింగ్, లా కాలేజీ , కేంద్రీయ విద్యాలయ, టిటిసి ,బీఈడీ, ఎంఈడి, దోమకొండ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల, జిల్లా కేంద్రంలో మహిళ డిగ్రీ కాలేజ్, ఏర్పాటుచేసి విద్యాభివృద్ధి జరిగేలా చూడాలన్నారు.

ఇవే కాకుండా కామారెడ్డి పట్టణ సమస్యలైన మార్కెట్లో రైతుల నుండి వసూలు చేసే తైబజార్ పన్ను ఎత్తివేయాలి అన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ షెడ్ల నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని, సెకండ్ ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టాలని తదితర డిమాండ్లు చేశారు.

కామారెడ్డి ఎమ్మెల్యే తన సొంత మేనిఫెస్టో ద్వారా విద్యాభివృద్ధి చేస్తానని, చెప్పిన విషయంలో ఉన్నటువంటి ప్రొఫైల్స్ పాఠశాలను ప్రభుత్వ మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్ది వేలాదిమంది విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని కోరారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా క్యాన్సర్ ఆసుపత్రిని కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఇద్దరు జిల్లా అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ప్రోటోకాల్ సమస్యను తెరమీదకి తీసుకువచ్చి అభివృద్ధిని అడ్డుకుంటామంటే ఇద్దరు నాయకుల్ని కామారెడ్డి జిల్లా ప్రజలు సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జేఏసీ కన్వీనర్ జగన్నాథం, బహుజన ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ క్యాతం సిద్ధిరాములు, ఏపీటీఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు వేణుగోపాల్, సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు కొత్తపల్లి మల్లన్న, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాం, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు గంగారం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదాం అరుణ్, బీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ ఎన్ ఆజాద్, ఎస్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఐరేని సందీప్, బి వి ఎం రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విటల్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సతీష్, జి వి ఎస్ జిల్లా అధ్యక్షులు వినోద్, నాయకులు మణికంఠ భరత్ టింకు ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో వైన్స్ షాప్

- నిబంధనలకు విరుద్ధంగా బిచ్కుంద బస్టాండ్‌లో ఏర్పాటు
- మద్యం సేవించి వీరంగం సృష్టిస్తున్న మందుబాబులు
- మహిళా ప్రయాణికుల పట్ల అసభ్య ప్రవర్తన
- బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన చేస్తున్న వైనం
- భయాందోళనలో మహిళా ప్రయాణికులు



బిచ్కుంద బస్టాండ్‌లో ఉన్న వైన్స్



బస్టాండ్‌లోని బహిరంగ ప్రదేశంలో మూత్రవిసర్జన చేస్తున్న ఓ మందుబాబు

నవతెలంగాణ-బిచ్కుంద

జుక్కల్ నియోజకవర్గానికి బిచ్కుంద బస్టాండ్ ప్రయాణికులకు జంక్షన్ కేంద్రం లాంటిది. బిచ్కుందకు రోజు వందల సంఖ్యలో బస్సులు వస్తూపోతూ ఉంటాయి. బిచ్కుంద మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతం నుండి మహారాష్ట్ర, కర్ణాటక, రాష్ట్రాలతో పాటు మద్నూర్, డోంగ్రీ, జుక్కల్, హైదరాబాద్, నిజామాబాద్, కామారెడ్డి ప్రాంతాలకు ప్రయాణికులు ప్రయాణం కొనసాగిస్తుంటారు. రోజు వేల సంఖ్యలో ప్రయాణికులు, మహిళలు, విద్యార్థులు బిచ్కుంద బస్టాండ్ నుండి తెల్లవారుజాము 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు రాకపోకలు సాగిస్తుండటంతో బస్టాండ్ ప్రాంతం ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. అలాంటి రద్దీ గల బస్టాండ్‌లో వైన్స్ ఏర్పాటు చేయడంతో మహిళా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్కడ మద్యం కొనుగోలు చేసి సేవించిన తర్వాత పలువురు మందుబాబులు చేసే వీరంగంతో మహిళలు భయాందోళనకు గురవుతున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా బస్టాండ్ లో వైన్స్ ఏర్పాటు

మందిరాలు, మసీదులు, కోర్టులు, విద్యాలయాలు, జాతీయ రహదారులకు, బస్టాండ్ లకు దూరంగా వైన్స్ లు, పర్మిట్ రూంలు ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్ట్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వాలు వైన్స్‌ల ఏర్పాటు పై కచ్చితంగా నిబంధనలు విధించి ఎక్సైజ్ శాఖ అధికారుల ద్వారా సూచనలు సలహాలు అందిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైసెన్సులు జారీ చేయాలని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి కఠినమైన నియమ నిబంధనలు అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికి ఇవేమీ పట్టించుకోకుండా ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో నిబంధనలను విస్మరించి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమ వుతున్నాయి. బిచ్కుంద మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో తుల్జా భవాని వైన్స్, మిషన్ కల్లాలి చౌరస్తాలోని కోర్టు సమీపంలో శివ మల్హార్ వైన్స్ పేరుమీద రెండు వైన్స్ దుకాణాల నిర్వహణకు ఎక్సైజ్ శాఖ అధికారులు లైసెన్సులు జారీ చేశారు. వైన్స్ పక్కన గల పర్మిట్ రూంలో హెూటళ్లలో నిబంధనలకు విరుద్ధంగా మందుబాబుల కోసం సిట్టింగ్‌లు ఏర్పాటు చేసి తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. వైన్స్ పక్కనగల పర్మిట్ రూములలో మూత్రశాలలు లేకపోవడంతో బస్టాండ్ ప్రాంతంలోని బహిరంగ ప్రదేశంలో మూత్ర విసర్జన చేస్తూ బస్టాండ్ ప్రాంతంలో నానా హంగామా సృష్టిస్తున్నారు. మందుబాబులు బస్టాండ్ ప్రాంతంలో బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన చేస్తుండడంతో బస్సుల కోసం వేచి చూస్తున్నా మహిళా ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. దీనికి తోడుగా వైన్స్ కు మద్యం సరఫరా చేస్తున్న మద్యం డీసీఎం అన్లోడింగ్ చేసే సమయంలో గంటల తరబడి రోడ్డుకు అడ్డంగా బస్టాండ్ ప్రాంతంలో నిలబెట్టడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ప్రజలకు కలుగుతున్నప్పటికీ ఇటువైపు పోలీసులు కానీ ఎక్సైజ్ శాఖ అధికారులు తమకేమీ సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారు.

దొంగలకు, మందుబాబులకు పర్మిట్ రూములే అడ్డాలు

బస్టాండ్ ప్రాంతంలో తుల్జా భవాని వైన్స్ దుకాణం ద్వారా మద్యం విక్రయాలు జరిపేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు అనుమతులు ఇచ్చారు. బిచ్కుంద బస్టాండ్ ప్రయాణికులతో రద్దీగా ఉండడంతో దీనిని ఆసరా చేసుకున్న జేబుదొంగలు చైన్ స్నాచర్స్ పర్మిట్ రూములను అడ్డగా చేసుకొని ప్రయాణికులను దోచుకుంటున్నారు. దొంగల బారిన పడిన ప్రయాణికులు సెల్ఫోన్ లు, పర్సులు, చైన్ స్నాచింగ్ కు గురైన బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేసినా మందుబాబులను దొంగలను నియంత్రించడంలో పోలీసులు ఎక్సైజ్ శాఖ అధికారులు విఫలమవుతున్నారు. బస్టాండ్ ప్రాంతంలోని పర్మిట్ రూములలో ఆ పక్కనే ఉన్న కొన్ని హెూటల్లో మందు బాబులు ఫుల్లుగా మద్యం సేవించి మహిళ ప్రయాణికులకు ఇబ్బందులకు గురి చేస్తూ బస్సులకు అడ్డంగా వెళ్లి అద్దాలు పగుల కొడతామనీ బస్టాండ్‌లో నానా హంగామా సృష్టిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

ఇంతే కాకుండా బస్టాండ్ లో ప్రయాణికులు కూర్చోవడానికి ఏర్పాటు చేసిన బల్లలపై మద్యం సేవించిన మందుబాబులు వాంతులు చేసుకుని బస్టండ్ ప్రాంతం దుర్వాసనకు గురిచేసి అక్కడే పట్టపగలే నిద్రపోతున్నారు. చిన్నపిల్లలు, మహిళ ప్రయాణికులు ఎక్కడ కూర్చోవాలో తెలియక అసౌకర్యానికి గురౌతు నిల్చొనే బస్సుల కోసం వేచి చూస్తున్నారు. ఫుల్లుగా తాగి నిద్రపోతున్న మందుబాబులను ఎవరైనా కదిపితే దౌర్జన్యానికి దిగుతున్నారు. కొన్ని రోజుల క్రితం రాత్రి సమయంలో జుక్కల్, దేగ్లూర్ వైపు వెళ్తున్న కొందరు మహిళలు బస్టాండ్ లో బస్సు కోసం వేచి ఉన్న సమయంలో మద్యం సేవించిన వ్యక్తులు వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో మహిళలు భయాందోళనకు గురై స్థానికుల సాయంతో ఆటోలను ఆశ్రయించి వెళ్లిపోయినట్లు సమాచారం. బస్టాండ్ ముందున్న పర్మిట్ రూంలో పీకల్లోతు మద్యం సేవించిన ఒక వ్యక్తి ఆటోలో కూర్చున్న మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో స్థానికులు జోక్యం చేసుకోగా స్థానికులపైకే తిరగబడి నానా హంగామా సృష్టించిన ఘటనలు చోటుచేసుకుంది. ఇలాంటి ఘటనలు ఇక్కడ నిత్యకృత్యంగా మారాయి.

ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు

నిబంధనలకు విరుద్ధంగా బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వైన్స్ దుకాణాలను తొలగించాలని ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని తమకేమి పట్టనట్టుగా అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన వైన్స్ షాపులను బస్టాండ్ ప్రాంతం నుండి తొలగించాలని బస్టాండ్ ప్రాంతంలో మద్యం సేవించేందుకు సిట్టింగ్లు ఏర్పాటు చేయకుండా ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి పోలీసులు బస్టాండ్ ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేసి ప్రయాణికులకు, మహిళలకు, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

వివాదాస్పద అసైన్డ్ ల్యాండ్ పరిశీలించిన సబ్ కలెక్టర్

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని చిల్లెర్గి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 267 గల అసైన్‌మెంట్ భూమి వివాదాస్పదంగా మారడంతో బుధవారం సబ్ కలెక్టర్ కొప్పిశెట్టి డాక్టర్ కిరణ్మయి పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ చిల్లెర్గి గ్రామ శివారులోని 267 సర్వే నెంబర్ గల అసైన్ మెంట్ భూమిని డివిజన్ కేంద్రానికి చెందిన ఇరువురు అక్రమంగా దొంగ పట్టా సృష్టించుకుని ఇట్టి భూమిలో ఆరు నెలలుగా రాత్రికి రాత్రి జెసిబి సహాయంతో చదును చేసి బోర్లు వేసి కబ్జాలోకి తీసుకున్నారని గ్రామ ప్రజలు ఈ నెల 5 న మండల నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఫిర్యాదు చేసిన సంగతి విధితమే. ఈ వివాదాస్పద భూమి కోర్టులో కేసులో ఉన్నందున జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం భూ సమస్యను తెలుసుకొని కోర్టుకు నివేదించేందుకు పరిశీలన నిర్వహించినట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, ఆర్ఐ సీతల్, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి/రుద్రూర్(వర్ని)

విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మంచి విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం సారంపల్లిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను కలెక్టర్ సందర్శించారు. పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, నిల్వ ఉన్న నీటిని తొలగించాలని తెలిపారు. అలాగే నీటి పైప్ లైన్ లీకేజీలను సరిచేయాలని తెలిపారు. స్టోర్ రూం లను పరిశీలించి స్టాక్ ఎప్పుడు వచ్చింది, స్టాక్ ఎంట్రీ నమోదులను పరిశీలించారు. బియ్యంలో రాళ్ళు, పురుగులు లేకుండా శుభ్రం చేసి వంటకు ఉపయోగించాలని, ఇతర సరుకులు సరిచేయాలని తెలిపారు. వంటకాలు శుభ్రంగా, రుచికరంగా చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులకు హ్యాండ్ వాష్ చేసుకోవడానికి సబ్బులను ఏర్పాటుచేయాలని తెలిపారు. హాస్టల్ లోని మెస్ కమిటీ ప్రతీ రోజు చేసే వంటలను పరిశీలించాలని అన్నారు. పదవతరగతి, ఇంటర్మీడియట్ తరగతుల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, ప్రత్యేక క్లాసులు నిర్వహిం చాలని తెలిపారు. హాస్టల్ పరిసరాలలో శానిటేషన్ నిర్వ హించాలని మున్సిపల్ డిప్యూటీ ఈఈని ఆదేశించారు. చదువుపై, భోజనం, నిత్యావసర సరుకులు తదితర అంశా లపై ప్రిన్సిపాల్ పర్యవేక్షణ నిర్వహించాలని తెలిపారు.



కామారెడ్డి : బియ్యం పరిశీలిస్తున్న కలెక్టర్.. పిల్లలతో కలిసి భోజనం చేస్తూ..

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి రజిత, ప్రిన్సిపాల్ అమర్ సింగ్, రీజనల్ కోఆర్డినేటర్ గంగారాం నాయక్, ఫుడ్ సేఫ్టీ అధికారి శిరీష, తహసీల్దార్ సాయిలు, మున్సిపల్ డిప్యూటీ ఈఈ వేణుగోపాల్, ఎంపీడీఓ, తదితరులు పాల్గొన్నారు.

కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

రుద్రూర్(వర్ని) : సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యార్థులకు అందించే భోజనం కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా నిర్దేశిత మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని, అంగన్‌వాడీ సెంటర్‌ను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. స్టోర్ రూమ్ లో నిల్వ చేసిన పదార్థాలను పరిశీలించారు. భోజనం తయారీ కోసం నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగించాలని, కాలం చెల్లిన, నాసిరకం పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకూడదని హితవు పలికారు. వంటలు తయారు చేసే సమయంలో శుభ్రత పాటించాలని, ప్రతీ వంటకంపై మూతలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. స్థానికంగా ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.



వర్ని : వంటసరుకులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

హైదరాబాద్ బస్ ఎప్పుడొస్తది..?

- గాంధారి వాసుల ఎదురుచూపులు
- 20 ఏండ్లుగా కొనసాగిన సర్వీస్
- తాజాగా కొద్ది రోజుల క్రితం నుంచి నిలిపివేత

నవతెలంగాణ-గాంధారి

బాన్సువాడ నుంచి గాంధారి మండల కేంద్రం మీదుగా హైదరాబాద్‌కు తెల్లవారు జామున రెండు బస్ సర్వీసులు కొనసాగేవి. దాదాపు 20 ఏండ్ల నుంచి ఉండటంతో గాంధారి నుంచి హైదరాబాద్ వెళ్లే వారికి ప్రయాణం సౌలభ్యంగా ఉండేది. ఉదయం 5 గంటలకు గాంధారికి వచ్చి 8 గంటల వరకు హైదరాబాద్‌కు చేరుకునేది. దీంతో హైదరాబాద్ వెళ్లే వారు ఈ బస్సు కోసం ఎదురుచూస్తుంటారు. అయితే కొన్ని రోజుల నుంచి ఈ బస్ సర్వీస్‌ను నిలిపివేసినట్టు సమాచారం. సరిపడా ప్రయాణికులు ఎక్కడం లేదని బంద్ చేసినట్టు ఆర్టీసీ అధికారులు పేర్కొంటుండటం గమనార్హం.

గాంధారి మండల కేంద్రం మీదుగా గత 20 సంవత్సరాలుగా బాన్సువాడ డిపో చెందిన బస్సులు బాన్సువాడ నుండి ఉదయం నాలుగు గంటలకు బయలుదేరి గాంధారి వరకు ఐదు గంటలకు చేరుకొని ఇక్కడి నుండి నేరుగా హైదరాబాద్ బస్సులు నడిచేవి. ఈ బస్సు సర్వీసులు మండల ప్రజలకు ఎంతో అనుకూలంగా సౌకర్యంగా ఉండేవి. మండల ప్రజలకు ముఖ్యంగా హైదరాబాద్ వెళ్లాలి అనుకునే వారికి వివిధ పనుల కోసం ఉదయాన్నే ఇక్కడి నుంచి బయలుదేరి ఉదయం 8 వరకు హైదరాబాదులో ఉండేవారు. ఇంత సౌకర్యంగా ఉండే బస్సు లను గత సంవత్సరం నుంచి బాన్సువాడ డిపో నుండి అదనంగా మరో సూపర్ డీలక్స్ బస్సును ప్రజల సౌకర్యం కోసం హైదరాబాద్‌కు నడిపింది. 30 నిమిషాల వ్యవధిలో బస్సులు రావడంతో బస్సుల నిండా జనం ప్రయాణించేవారు.



గాంధారి బస్టాండ్..




బస్ ఎక్కుతున్న ప్రయాణికులు

కానీ కొద్ది రోజులుగా ఈ బస్సులు రావట్లేదు. ఈ విషయమై బాన్సువాడ డిపో మేనేజర్ సరితను నవతెలంగాణ సంప్రదించగా.. బస్సులకు కామారెడ్డి వరకే ప్రయాణికులు వస్తున్నారని, అక్కడి నుంచి హైదరాబాద్ వరకు ఇతర బస్సులను ఆశ్రయిస్తున్నట్టు తెలపడం గమనార్హం. ఈ కారణంతో బస్సు సర్వీస్‌ను నిలిపివేయడంతో బాన్సువాడ నుంచి గాంధారి మీదుగా కామారెడ్డి, హైదరాబాద్‌కు ప్రయాణించే వారికి ఇబ్బందులు తప్పడం లేదు. ఉదయం మండల ప్రజలు కామారెడ్డి హైదరాబాద్ నిజామాబాద్ వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజలకు బస్సు సౌకర్యం లేక పోవడంతో ఇక్కట్లు తప్పడంలేదు. ఉన్నత వర్గాల వారు సొంత కారులో ప్రయాణిస్తున్నారు. కానీ సామాన్య మధ్యతరగతి ప్రజలు బస్సులు బంద్ కావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర సమయంలో ప్రజలు కార్లను కిరాయి తీసుకుని కామారెడ్డి వరకు చేరుకుంటున్నారు. మండల ప్రజలు ఇంత ఇబ్బంది ఎదుర్కొంటున్న ఏ ఒక్క నాయకుడు కానీ అధికారులు కానీ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

మహాలక్ష్మి పథకంతో బస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య ఒక వైపు పెరగగా.. ఈ బస్సులకు మాత్రం ప్రయాణికులు లేరని పేర్కొంటుండటం గమనార్హం. ఉదయం వేళ ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉన్న బస్సులను తిరిగి ప్రారంభించాలని మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, నాయకులు పట్టించుకొని బస్సు సర్వీస్‌ను తిరిగి ప్రారంభించేలా చొరవ తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఆస్పత్రికి వెళ్లే వారు ఇబ్బంది పడుతున్నారు

మంగలి శంకర్, గాంధారి



ఉదయం పూట ఐదు గంటల బస్సు సర్వీస్‌లు బందు చేయడంతో తీవ్ర ఇబ్బంది అవుతుంది. ఉదయాన్నే ఆస్పత్రి పని పైన హైదరాబాద్ వెళ్లే వారే ప్రయివేటు వాహనాలను మాట్లాడుకొని కామారెడ్డి వరకు వెళ్తున్నారు. అధిక డబ్బులు వెచ్చించాల్సి వస్తుంది. అధికారులు తక్షణమే స్పందించి బస్సు సౌకర్యాన్ని కల్పించండి.

కారును కిరాయి తీసుకుంటున్నాం

గౌస్.. పెద్ద పోతంగల్



ఉదయం పూట బస్సు సర్వీసులు బంద్ చేయడంతో మండల ప్రజల వివిధ పనుల కోసం కామారెడ్డి హైదరాబాద్ వెళ్లే వారికి తీవ్ర ఇబ్బంది అవుతుంది. అత్యవసర పరిస్థితుల్లో కారులను కిరాయి తీసుకొని కామారెడ్డి వరకు వెళ్లవలసి వస్తుంది. అధికారులు తక్షణమే స్పందించి బస్సు సౌకర్యాన్ని పునర్ధించండి.

ప్రయాణికులు ఉండట్లేరు

సరిత, బాన్సువాడ డిపో మేనేజర్

బాన్సువాడ వయా గాంధారి నుంచి హైదరాబాద్‌కు వెళ్లే బస్సుకు ప్రయాణికులు కామారెడ్డి వరకే ఉంటున్నారు. అక్కడి నుంచి హైదరాబాద్‌కు ప్రయాణికులు ఉండకపోవడంతో బస్సులు రద్దు చేశాం. మహాలక్ష్మి పథకం అమలు కన్నా ముందు బస్సులో ప్రయాణికులు ఎక్కేవారని మహాలక్ష్మి పథకం అమలు తర్వాత సూపర్ డీలక్స్ బస్సులో ప్రయాణికులు ఎవరు లేకపోవడంతో రద్దు చేశాము.

ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయలేరు

- సుప్రీం కోర్టు తీర్పునిచ్చినట్టు కలెక్టర్ వెల్లడి

నవతెలంగాణ-కామారెడ్డి

ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈ.వి.ఎం.) ట్యాంపరింగ్ చేయబడవని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికలలో పేపర్ బ్యాలెట్ విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టి వేసిందని, ఈ.వి.ఎం. ట్యాంపరింగ్ పై పిటిషనర్ చేసిన వాదనలను జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి.వరాలే లతో కూడిన ధర్మాసనం తిరస్కరించిందని తెలిపారు. ఎన్నికలలో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈ.వి.ఎం.ల విశ్వసనీయతను ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తి చూపిందని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్
2
గురువారం | నవంబర్ 28, 2024 | www.navatelangana.com

పరిపాలన గాడిలో పడేనా?

● ఆర్మూర్ మున్సిపల్ అధికారుల్లో రగులుతున్న వివాదం

నవతెలంగాణ-ఆర్మూర్

అక్రమ కట్టడాలు, భూకబ్జాలు మితిమీరి పోవడం, మున్సిపల్ అధికారుల మధ్య సమన్వయ లోపంతో రగులుతున్న వివాదంపై ప్రజల్లో తీవ్రస్థాయిలో చర్చకు దారితీసింది. ఇటీవల మున్సిపల్ కమిషనర్ రాజు, మేనేజర్ హాయ్యూమ్‌ల మధ్య వివాదం నెలకొంది. కొద్దిమంది కౌన్సిలర్ల మధ్య జరిగిన రగడ తీవ్ర రూపం దాల్చింది. పై అధికారితో అనుచితంగా ప్రవర్తించడంతో హయ్యూమ్‌ను సీడీఎంకు సరేండర్ చేస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్ మేనేజర్ తన భార్య క్యాన్సర్ చికిత్స నిమిత్తమై హైదరాబాద్ వెళ్లేందుకు సెలవు కావాలని కమిషనర్‌ను కోరగా దానికి మెడికల్ సర్టిఫికేట్ అటాచ్ చేసి ఇవ్వాలని కమిషనర్ కోరినట్టు సమాచారం. కాగా పదవి కోసమే హైదరాబాద్ వెళ్తున్న మాటామాటా అనుకోవడంతో వివాదం రాజుకున్నట్టు సమాచారం. దీంతో ఇరువురూ తమ తమ అవినీతిపై వాగ్వాదం చేసుకున్నట్టు సోషల్‌మీడియాలో పోస్టులు వైరల్‌గా మారాయి. గత కొద్ది రోజుల క్రితం కమిషనర్ పారిశుధ్య కార్మికులతో బూతు మాటలు మాట్లా డారని ఆరోపణలు చేసి మున్సిపల్ కార్యాలయంలో నిరసనలు జరిగిన గొడవ సద్దుమణగక ముందే ఇద్దరి అధికారుల మధ్య అవినీతి ఆరోపణలు చేసుకోవడం గమనార్హం. ఉన్నతాధికారులు స్పందించేనా వేచిచూడాలి.

క్షేత్ర పర్యటనలో నలంద పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్



మున్సిపాలిటీ పరిధిలో మామిడిపల్లిలో గల నలంద హైస్కూల్ విద్యార్థులు సోషల్ సబ్జెక్టు సంబంధించిన భారతదేశ వ్యవసాయం పాఠంలో భాగంగా బుధవారం క్షేత్ర పర్యటన చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ సాగర్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో వ్యవసాయ క్షేత్ర స్థాయి పర్యటన చేసి రైతులతో పలు విషయాలు చర్చించారు. పంట పొలాలుచ ఉత్పత్తుల గురించి, హైబ్రిడ్ వంగడాల గురించి, రసాయన క్రిమిసంహారక మందుల మోతాదు గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో నలంద హై స్కూల్ కరస్పాండెంట్ ప్రసాద్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఖాళీ పోస్టుల భర్తీకి రాజకీయ ఒత్తిళ్లు

● ఎంపిక ఎలా ఉంటుందో వేచి చూడాలి

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మూడు నాన్ టీచింగ్ పోస్టులకు ఖాళీ ఏర్పడడంతో ఈ నెల 16న పోస్టుల భర్తీకి పాఠశాల తరపున నోటిఫికేషన్ వెలువరించారు. కేజీబీవీ పాఠశాలలో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పోస్టుల వివరాలు 'హెడ్ కుక్' పోస్టు కోసం 10వ తరగతి, 'అసిస్టెంట్ కుక్' 7వ తరగతి, 'నైట్ వాచ్ ఉమెన్' పోస్టుకు పదోతరగతి పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆయా దినపత్రికల్లో ప్రచురితమైన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ నెల 19న దరఖాస్తుల గడువు ముగిసింది. నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి ఆ పోస్టులకోసం రాజకీయ ఒత్తిళ్లు మొదలైనట్లు మండలంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. వివిధ రాజకీయ పార్టీల నాయకులు మేం సూచించిన వారికే పోస్టులు ఇవ్వాలంటూ విద్యాశాఖ అధికారులపై ఒత్తిళ్లు తెస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఎంపిక విద్యాశాఖ ఆదేశాలనుసారం మండల అధికారుల నిబంధనల మేరకు జరుగుతుంది. మండల విద్యాశాఖ అధికారి, తహశీల్దార్, ఎంపీడీవోల కమిటీ సమక్షంలో అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేస్తారు. మరి ఖాళీగా ఉన్న ఈ పోస్టులను భర్తీకి ఎలా ఎంపిక చేస్తారో వేచిచూడాలి. అధికారుల అనుసంధానంతో అర్హులైన వారిని ఎంపిక చేస్తారా.. లేక రాజకీయ పార్టీ నాయకులు సూచించిన వారిని ఎంపిక చేస్తారో వేచి చూడాల్సిందే..

నాటుకోళ్ల పెంపకం, ఆహార ఉత్పత్తుల తయారీకి సబ్సిడీ రుణాలు



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-మోపాల్

మండల్ కేంద్రంలో బుధవారం మండల సమాఖ్య సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘాల పనితీరు, రుణాల మంజూరు, సంఘ సభ్యుల భాగస్వామ్యంతో లోన్ డబ్బులను వసూలు చేయడం, మహిళా శక్తి కార్యక్రమాలు, బ్యాంకు లింకేజీ వితరణ డిసెంబర్ 9 వరకు 100శాతం చేయాలని తీర్మానించారు. నాటు కోళ్ల పెంచుకునే వారికి రుణ సదుపాయం అలాగే ఆహార ఉత్పత్తుల తయారీకి సబ్సిడీతో కూడిన రుణాలను అందజేస్తున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో 29 గ్రామ సంఘాల అధ్యక్షులు, అలాగే డిపిఎం మారుతి, ఏపీఎం మోహన్, సీసీ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు నిలిపివేయాలి

● గ్రామాభివృద్ధి కమిటీ వినతి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలో అక్రమ కట్టడాలను నిలిపివేయాలని గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామపంచాయతీ సెక్రెటరీకి వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో రోడ్డు కిరువైపులా ఎటువంటి వారైనా స్లాబుల్ పెంచకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిర్మాణాలు చేపట్టి వారికి నిబంధనల ప్రకారం పర్మిషన్ ఇయ్యాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా షుగర్ పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ గ్రామ ప్రజలకు ఉచితంగా షుగర్ పరీక్షలు బుధవారం నిర్వహించారు. పట్టణంలోని మోహన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్షుగర్ పరీక్షలు నిర్వహించి, షుగర్ లెవెల్ ఎంత ఉందో తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గంగాధర్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

దశలవారీగా పనులు మంజూరు

● గున్నాల వెంకటేష్ గౌడ్



భూమిపూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బాల్కొండ

ఎస్ఆర్ఈజిఎస్ నిధుల నుంచి నాగపూర్ గ్రామంలో శెట్టిపల్లి నారాయణ తన సొంత భూమిలో పశువుల షెడ్డు నిర్మాణం కోసం అధికారులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమిపూజ బుధవారం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆ రైతు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముందు ముందు కూడా దశలవారీగా పనులు మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గున్నాల వెంకటేష్‌గౌడ్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ చిట్యాల శ్రీనివాస్, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎంబరి చిన్న నర్సయ్య, పంచాయితీ సెక్రెటరీ వికాస్, ఎస్ఆర్ఈజీఎస్ ఏపీఓ ఇందిరా, ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్, కారోబార్ అబ్దుల్ కలీ, నాగపూర్ గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చట్టరిత్యా నేరం

● చేసిన వాళ్ళు, పెళ్లికి హాజరైన వారు శిక్షార్హులు

● బాల్య వివాహ ముక్త భారత్‌పై అవగాహన, ర్యాలీ

నవతెలంగాణ-విలేకరుల బృందం



డిచ్‌పల్లి: ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, పలువురు



ఏర్గట్ల: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరస్వతి

డిచ్‌పల్లి : బాల్య వివాహాలు చట్ట రిత్యా నేరమని, చేసిన వాళ్ళు పెళ్లికి హాజరైన వారు కూడా శిక్షార్హులౌతారని, బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరి బాధ్యత వహించాలని, బాల బాలికలకు ఎలాంటి సమస్యలు ఉన్న 1098 నెంబర్‌కు ఉచితంగా కాల్ చేయవచ్చని, ఏదైనా సమస్యలు ఉన్న 112 కు కాల్ చేయవచ్చని బాలల పరిర క్షణ విభాగం కౌన్సిలర్ షేక్ జమ్రుద్, ఇందల్‌వాయి మండ ల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మహిళాభివృద్ధి శిశు మరియు దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి గ్రామంలోని కేజీబీవీ పాఠ శాలల్లో బాల్య వివాహ ముక్తభారత్ కార్యక్రమం నిర్వహించా రు. కార్యక్రమంలో బాల్య వివాహ ముక్తభారత్‌గా నిర్మిద్దా మని మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మా రెడ్డి అన్నా రు. మహిళలు, బాలికలపై ప్రతి పది నిమిషాలకు ఒకసారి వేధింపులకు గురి కావడం జరుగుతుందని మహిళల పట్ల బాలికల పట్ల హింసలను మనమందరం ముక్తకంఠంతో ఎదుర్కొందామని (ఐయస్ఆర్‌డి) ఇన్‌స్పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సోలంకి రవలి అన్నారు. టీబి ముక్తభారత్‌గా నిర్మిద్దామని పిల్లల్లో టీబీ లక్షణాలను త్వరిత గతిన గుర్తించి వైద్య పరీక్షలు చేయించి జిల్లాలో పిల్లల్లో టీబిలేని జిల్లాగా నిర్మిద్దామని టిబి అలర్ట్ ఇండియా డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ అమృత రాజేందర్ అన్నారు. బాలికలకు ఎప్పుడు ఆపద వచ్చిన 100 నంబర్‌కు కాల్ చేయాలని, సైబర్ మోసాలు సైబర్ నేరాలు జరుగుతూనే ఉన్నాయని, ఓటీపీలు, ఎలాంటి లింకులు ఓపెన్ చేయవద్దని కానిస్టేబుల్ ఈశ్వర్ తెలిపారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం బాల్య వివాహ ముక్త భారత్ పై ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ తీశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సువర్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభ, సునీత, ఎపిఓ ఒడ్డం పోశెట్టి, పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ వర్షా, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్త బండ ప్రమీల, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్కొండ : బాల్య వివాహాల నిర్మూలన దిశగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన బాల్ వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఐసీడీఎస్ సూపర్ వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఇందులో భాగంగా బాల్యవివాహాలు వాటి అన ర్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలల హక్కులు జీవించే హక్కు, పాల్గొనే హక్కు, అభివృద్ధి చెందే హక్కు రక్షణ పొందే హక్కు ఈ నాలుగు హక్కుల గురించి విద్యార్థులకు అధికారులు వివరించారు. ఎస్ఐ మాట్లాడు తూ.. విద్యార్థులకు డయల్ 100 ప్రాముఖ్యతను వివరించా రు. బాలల అక్రమ రవాణా గురించి అవగాహన కల్పించా రు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, తహ శీల్దార్ శ్రీధర్ ఎస్ఐ బి.నరేష్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపా ధ్యాయులు ప్రశాంత్, చైల్డ్ లైన్ అధికారి శ్రీహరి, అంగన్ వాడి టీచర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాక్లూర్ : మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాల్య వివాహాల ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించి ఐసీపీఎస్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భారత దేశంలో బాల్య వివాహాల నిరోధక చట్టాలు ఉన్నప్పటికి బాల్య వివాహాలు జరుగుతున్నాయని, పూర్తి అవగాహన కల్పించాలని వివరించారు. బాల్య వివాహాలు చేసకుంటే జరిగే నష్టాలు, శిక్షల గురించి వివరించారు. పెళ్ళి చేసుకునే వారికే కాకుండా పెళ్ళిలో పాల్గొనే బంధువులు, పెళ్ళి జరిపిన పురోహితుడు శిక్షార్హుడని బాల్య వివాహాలు చేసుకొన్న వాటిని ప్రోత్సాహించిన వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్షా, రూ. లక్ష జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, మహిళల హెల్ప్ లైన్-181 పోన్ చేయాలని సూచించారు. విద్యార్థినిలకు గుడ్ టచ్, బ్యాడ్ టాక్ గురించి వివరించారు. ఈ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎన్. వరలక్ష్మి, ఐసిపిఎస్ సోషల్ వర్కర్ సునిత, స్పెషర్ హెూం ఇంచార్జ్ జోస్న, కేజీబీవీ ఎస్ఓ ప్రవంతి, సిబ్బంది, అంగన్వాడ టీచర్స్ నసీమ, రజిత, భారతి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ముప్కాల్ : 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు ఐసీడీఎస్ సూపర్ వైజర్ మాధవి తెలిపారు. ర్యాలీ చేపట్టి మైనర్ బాలికలకు వివాహాలు చేయడం చట్టరిత్యా నేరమన్నారు. కార్యక్రమంలో ఎంపీవో గౌస్ మోహినోద్దీన్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగారాం, అంగన్ వాడి టీచర్లు జ్యోతి, అమినా బేగం, వాణి, విజయ, గంగాజమున, వరలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

నవీపేట్ : మండలంలోని మోకన్ పల్లి కస్తూర్బా పాఠశాలలో బాల్య వివాహ ముక్త్ భారతపై మహిళా అభివృద్ధి, శిశు మరియు దివ్యాంగులు, వయవృద్ధుల శాఖ, బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ స్వర్ణలత మాట్లాడుతూ దేశంలో బాల్యవివాహాలు జరగకుండా ఉండేందుకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం బాల్య వివాహ ముక్త్ భారత్ పై ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి కవిత, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు రాధా, లక్ష్మి, సోషల్ వర్కర్ అనిల్, అంగన్వాడీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెండోర : దూదిగం గ్రామంలో బాల్యవివాహాలు అరికట్టడానికి గ్రామ అధికారుల సమక్షంలో ప్రభుత్వ పాఠ శాల, సిఎస్ఐ పాఠశాల విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్బంగా గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి బాల్య వివా హాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడు తూ.. బాల్య వివాహాల నిరోధ చట్టం ఉన్నా, వాటిని అరిక ట్టేందుకు ఎన్ని విధానాలు రూపొందించినా, సామాజిక అవ గాహనా కార్యక్రమాలు చేపట్టినా ఫలితం లేకపోయింద న్నారు. దీనికి ప్రధానమైన కారణం గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక స్థోమత లేని తల్లిదండ్రులు తమ కూతుళ్లను చదివిం చలేకవడం, ప్రాథ మిక విద్య తర్వాత స్కూల్ మాన్పించడం, ఉన్నత విద్యకు ఇతర ప్రాంతాలకు పంపేందుకు సుము ఖం గా లేకపోవడం, అలాగే ఆడపిల్లలకు బయట భద్రతలేని పరిస్థితులు ఉండటం బాల్య వివాహా లకు తోడవుతున్నాయ ని తెలిపారు. ఈ నేపథ్యంలో బాల్య వివాహాల నిరోధక చ ర్యలు పటిష్ఠంగా చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి షరీఫ్, సెక్రటరీ శ్రీనివాస్, అంగన్వాడీ సిబ్బంది రోజీ హెలెన్, ప్రేమ, లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏర్గట్ల : మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో "బాల్ వివాహ్ ముక్త్ భారత్"పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ సరస్వతి మాట్లాడుతూ.. బాల్య వివాహాల వల్ల జరిగే దుష్ప్రభావాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. కేవలం చదువు కోవడం వల్లనే జ్ఞాన సముపార్జన చేసుకోగలమని, చదువును నిర్లక్ష్యం చేయవద్దని విద్యార్థుల కు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ సంధ్య ఆర్.సి. హెచ్.డి సూపర్ వైజర్ ధరమ్ సింగ్, పాల్గొన్నారు.

గిరిజన బాలిక మృతికి రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలి

● విద్యార్థిని కుటుంబానికి 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

● యూఎస్ఎఫ్ఐ డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

గిరిజన బాలిక మృతికి రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని యుఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కమిటీ డిమాండ్ చేసింది. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన ఆశ్రమ బాలికల స్కూల్ విద్యార్థిని మృతికి రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహిస్తూ 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ.. గత నెల 30న ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అవ్వడం వల్ల 60 మంది విద్యార్థులు అస్వస్థకు గురికాగా , అందులో 9 వ తరగతి చదువుతున్న శైలజ అనే విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని, వెంటిలేటర్‌పై ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఉంచి చికిత్సను అందించిన, పరిస్థితుల్లో మార్పు రాలేకపోవడం వల్ల హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారని అన్నారు. ఈ నెల 25 శైలజ తుది శ్వాస విడిచిందని తెలిపారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ మృతికి రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహిస్తూ శైలజ కుటుంబానికి 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, అలాగే కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్లో, గురుకులాలు, కేజీబీవీల్లో ప్రభుత్వ పాఠశాలల్లో భోజన నాణ్యతను పరిశీలించడానికి ఫుడ్ సేఫ్టీ అధికారులు, విద్యాశాఖ ఉన్నత స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు గణేష్, నాయకులు ఆశీర్వాదం, అల్తాఫ్, అభిషేక్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని నాగంపేట్ గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రవి సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మండలంలో అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ కృష్ణ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇసుక రవాణాకు ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు..

ఐఎంఏ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం



ప్రతిజ్ఞ చేస్తున్న నూతన కార్యవర్గం

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ 2024-25 నూతన కార్యవర్గాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో ఐఎంఏ జాతీయ మాజీ ఉపాధ్యక్షులు, రాష్ట్ర ముఖ్య సలహాదారులు డాక్టర్. ఏలేటి రవీంద్రరెడ్డి బుధవారం ప్రమాణస్వీకారం చేయించారు. నూతనంగా భాద్యతలు చేపట్టిన ఐఎంఎ అధ్యక్ష, కార్యద ర్శులు డాక్టర్ అజ్జ శ్రీనివాస్, డా. విక్రంరెడ్డి మాట్లా డుతూ.. ప్రజలకు అవసరమైన ఆరోగ్య శిబిరాలు నిర్వ హించి ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల్లో పాల్గొంటూ, ప్రభు త్వ వైద్య రంగాన్ని ప్రజలకు వారధిగా ఉంటూ, వైద్యులకు ఈ రోజుల్లో వస్తున్న ఆధునాతనమైన వైద్యం పట్ల అవగాహన సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ వైద్య మండలి వైస్ చైర్మన్ శ్రీనివాస్, సభ్యులు డాక్టర్ బండారి రాజ్ కుమార్, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా విష్ణు, ఐఎంఎ అధ్యక్షులు దామోదర్ రావు, శ్రీశైలం, డా బొద్దుల రాజేంద్ర ప్రసాద్, సీనియర్ వైద్యులు డా. శ్రీహరి, రామ్ మోహన్‌రావు, సుభాష్, వినోద్, కుమార్ గుప్తా, డి ఎల్ ఎన్ స్వామి, సాంబశివ రావు, తానా అధ్యక్షులు శివ ప్రసాద్, ప్రెసిడెంటు ఎలెక్ట్ ఆకుల విశాల్, ప్రధాన కార్యదర్శి విక్రం రెడ్డి, హరీశ్ స్వామీ, శ్రీధర్ రావ్, అర్చన, గ్రీష్మా, రాజేందర్ సూరినీడు, కార్యవర్గ సభ్యులు రాజేష్, రషీద్ అలీ, ఫరీద బేగం, డా. నాగర్జున, డా. మురళి కృష్ణా, గోవింద్, డా. సిర్ప కృష్ణ, వేణు గోపాల్, దీపక్ రాథోడ్, రవితేజ , 120 పైగా వైద్యులు పాల్గొన్నారు.

యువకుడి పై పోక్సో కేసు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని 4వ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలికను వేధించిన యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ బుధవారం తెలిపారు. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. ఓ యువకుడు నాలుగవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక బాలికను తరచూ వేధింపులకు గురిచేశాడు. దీంతో బాలిక తల్లిదండ్రులు నాలుగవ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన సంబంధిత నాలుగో పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీకాంత్ యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

మల్కాపూర్ తండాలో సర్వే నిర్వహించండి

ఆర్డీఓను కలిసిన వీడిసి

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్



ఆర్డిఓను సన్మానిస్తున్న పలువురు

నిజామాబాద్ ఆర్డిఓ రాజేంద్ర కుమార్‌ను మల్కాపూర్ తాండ గ్రామ విడిసి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో మల్కాపూర్ తాండ గ్రామ శివారులోగల రెవెన్యూ అసైన్డ్ భూమి 179,180 సర్వే నెంబర్‌లోగల రైతులకు కొత్త పట్టా పాసుపుస్తకాలు రాలేవని, కావున అతి త్వరలో సర్వే నిర్వహించాలని ఆర్డీవో రాజేంద్ర కుమార్‌ను వీడీసీ ప్రధాన కార్యదర్శి విస్లావత్ అరవింద్, వీడిసి కోశాధికారి భానోత్ గోపాల్ నాయక్, కమిటీ సభ్యులు సంతోష్ కుమార్‌ను కలిసి విన్నవించారు. అక్కడే ఉన్న స్థానిక నిజామాబాద్ రూరల్ తహసీల్దార్ అనురోద్ కూడా ఉన్నారు కావున డిసెంబర్ రెండో తేదీ నుండి 5వ తేదీ లోపు ఆర్‌డీఓ, ఎడి, ఎమ్మార్వో జాయింట్ సర్వే నిర్వహిస్తామని చెప్పారు. అతి త్వరలో రెవెన్యూ పట్టాలు ఇప్పిస్తామని ఆర్డిఓ హామీ కూడ ఇచ్చారని తెలిపారు. వారికి మల్కాపూర్ తాండా రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని గుంజలి గ్రామంలో పశువులకు ఉచిత గర్భ కోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారులు డా. ఉమమ సాహెర్, డా. కిరణ్ దేశ్‌పాండే మాట్లాడుతూ.. 22 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స, 5 గేదెలకు కృత్రిమ గర్భదారణ, 24 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందని, 15 పశువులకు సాధారణ చికిత్స చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈఓ డా. మజీద్ వచ్చి పాడి పశువులకు చికిత్సచేసి పశువుల పెంపకదారులకు సూచనలు తెలియజేశారు. అలాగే పశువుల వ్యాధి నిర్ధారణ డా. స్పందన వచ్చి పశువుల శాంపిల్స్ పరీక్షల కోసం తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ముప్కాల్ ఎంపీడీవోగా ఎన్.నరేష్ ఆనంద్

నవతెలంగాణ-ముప్కాల్



ఎంపీడీవోను సన్మానించిన ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది

ముప్కాల్ ఎంపీడీవోగా ఎన్.నరేష్ ఆనంద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వేములవాడ నుంచి బదిలీపై ముప్కాల్‌కు వచ్చారు. ఈ సందర్భంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీవో గౌస్ మోహినోద్దీన్, సీనియర్ అసిస్టెంట్ నవీన్, జూనియర్ అసిస్టెంట్ నితిన్, సాయన్న, ఉదయ్, ఎంపీవో శకుంతల, పంచాయితీ సెక్రటరిలు, సిబ్బంది శ్రీనివాస్, సంగీత్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు ఇవ్వాలి : పీడీఎస్‌యు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగిపోయిందని నిజామాబాద్ జిల్లాలో ఉన్న ఎస్ఎంహెచ్ హాస్టల్స్ విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు, స్వేటర్స్, డ్రెస్సులు , ష ఇవ్వాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ కోరారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. చలి తీవ్రత పెరిగిపోయిందని, ప్రీ, పోస్ట్ మెట్రిక్ హాస్టల్ విద్యార్థులు గజగజ వనుకుతున్నారని తెలిపారు. జలుబు, దగ్గు, జ్వరం రోగాల బారిన పడుతున్నారని, విద్యా సంవత్సరం సగం పూర్తయిన ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు డ్రెస్‌లు. రగ్గులు పంపిణీ చేయలేదని, వెంటనే పంపిణీ చేయాలని, విద్యార్థులకు స్నానానికి ఉదయం వేడినీళ్ల సదుపాయం కల్పించాలని, విద్యార్థులకు సకాలంలో స్కాలర్షిప్స్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో పిడిఎస్‌యూ నాయకులు మనోజ్ , సాయికిరణ్, వినయ్, శృజన్, విజయ్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
గురువారం నవంబర్ 28, 2024 www.navatelangana.com

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



కల్యాణలక్ష్మి చెక్కును అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని జువ్వాడి గ్రామంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశానుసారం కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పరమేష్, వైస్ చైర్మన్ లక్ష్మణ్, యూత్ మండలాధ్యక్షులు గణేష్, ఉపాధ్యక్షులు వినయ్ కుమార్, ఎన్ఎస్‌యూఐ మండల ఉపాధ్యక్షులు మోహన్, సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, సంతోష్, గ్రామ అధ్యక్షులు భూమేష్, మహేష్, సాగర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా జడ్పీహెచ్ఎస్ గోపాల్‌పేట్ పాఠశాల విద్యార్థులు పచ్చదనం పరిశుభ్రతపై బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పచ్చదనం వారోత్సవాల్లో భాగంగా నేటి నుంచి వచ్చే నెల రెండవ తేదీ వరకు సిజీఆర్ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. విద్యార్థులు వనదేవతల వేషాధారణ ధరించి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరవింద్, రాము, నరేష్, సతీష్, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కళకళలాడుతున్న కంది పంట

- ప్రస్తుతం కాత, పూత దశలో..
- ఏపుగా పెరగడంతో పరుచుకున్న పచ్చదనం

నవతెలంగాణ-జుక్కల్

జుక్కల్ మండలంలో కంది పంట కళకళలాడుతోంది. కాత పూతతో ఏపుగా పెరిగి ఆకర్షిస్తోంది. రైతులు ఈ పంటకు ఇప్పటికే భారీగా పెట్టుబడి పెట్టారు. వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ పంటను కాపాడుకుంటున్నారు. అయితే గతేడాది ధర కంటే ఈ యేడు మరింత పెరిగితే తమకు లాభాలుంటాయని రైతులు కోరుతున్నారు.

జుక్కల్ మండలంలో మొత్తం 39వేల ఎకరాల పంట సాగు భూమి ఉండగా.. అందులో సుమారుగా కంది పంట మూడు వేల ఎకరాల వరకు సాగైనట్లు మండల వ్యవసాయ అధికారి మహేశ్వరి తెలియజేశారు. మండలంలో రైతులు ఇప్పటికే పంట సాగుపై భారీగా పెట్టుబడి పెట్టారు. విత్తనాలు భూమి రుప్పడం, విత్తుకోవడం, రసాయన ఎరువులు, మందులు వీటన్నింని కూడుకొని సుమారుగా ఎకరాకు రూ.15000 ఖర్చు చేశారు. పంట దిగుబడి భారీగా వస్తుందని ఆశతో రైతులు ఇప్పటికే ఎటువంటి పురుగులు ఆశించకుండా పంటలను కాపాడేందుకు మూడు పర్యాయాలు వేలాది రూపాయలు ఖర్చు చేసి పంటకు రసాయన ఎరువులు పిచికారీ చేశారు. ప్రస్తుతం కంది పంట కళకళలాడుతోంది. చలి తీవ్రత ఎక్కువ ఉండడంతో కంది పంట బాగుందని రైతులు అంటున్నారు. ఒకవేళ అనుకోకుండా వర్షం పడితే పొగ మంచు రావొచ్చని, దాంతో పంట నష్టం జరిగే అవకాశం భారీగా ఉందని, ప్రస్తుతం పూతకాత దశలో ఉన్న కంది పంటను కాపాడుకోవాలంటే వర్షం రాకపోవడమే ఒక విధంగా పంటకు రైతులకు మేలు జరిగినట్టు అని రైతులు తెలిపారు.

ధర పెరిగితే మేలంటున్న రైతులు..

గతేడాది కందులకు బహిరంగ మార్కెట్‌లో మంచి ధర ఉంది. రైతులు ఈ యేడు కూడా కంది పంట వైపు మొగ్గు చూపారు. ఇప్పటికే కంది రైతులు కంది ధర సుమారుగా గతేడాది రూ.11 వేల నుంచి 12 వేల వరకు ధర పలకడంతో ప్రస్తుతం కూడా పంట ధర అదేవిధంగా కొనసాగుతుందని రైతులు ఆశతో ఉన్నారు.



జుక్కల్ మండలంలో కళకళలాడుతున్న కంది పంట



ఎప్పటికప్పుడు అధికారుల సూచనలు..

మండల వ్యవసాయాధికారితో పాటు మండలంలోని గ్రామాలలో 7 క్లస్టర్ ఏఈవోలు రైతులతో మమేకమై పంట దిగుబడి పెంచేందుకు రైతులకు ఎప్పటికప్పుడు పలు సలహాలు, సూచనలు చేస్తున్నారు. వారు నిత్యం గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో పర్యటించి పంటలను పరిశీలిస్తున్నారు. రైతులకు పంట దిగుబడి పెంచేందుకు ఎంతో కృషిచేస్తున్నారు. ఏఈవోలు రైతుల వద్దకు పంటలను పరిశీలించడానికి వెళ్ళినప్పుడు రైతులు తమ తమ సమస్యలను వారికి విన్నవిస్తున్నారు. తమ సందేహాలను నివృత్తి చేసుకుని పంట యాజమాన్య పద్ధతులను తెలుసుకుంటున్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని పోలీస్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం మధ్యలో తనిఖీలు చేస్తుండగా, మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెండు ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. వ్యవసాయ పనిముట్లు సంబంధించిన ఈ ట్రాక్టర్లు రోడ్డుపై ఇసుకను తరలిస్తుండగా వాటిని పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ తనిఖీలలో తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎస్సై ఈ.సాయన్న ఎంవీఐ శ్రీనివాస్, ఆర్ఐ రవికుమార్ తదితరులున్నారు.

మండలంలో విస్తృత తనిఖీలు

నవతెలంగాణ-రెంజల్

మండలం మీదుగా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎంవీఐ శ్రీనివాస్, ఎస్సై సాయన్న ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలను చేపట్టారు. రోడ్డుపై వెళ్లే ప్రతి వాహనాన్ని తనిఖీ చేసినట్టు వారు పేర్కొన్నారు. వీరి వెంట ఎమ్మార్ఐ రవికుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం



పశువుల మందులు అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని కాటేపల్లి తండాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. తాండ గ్రామస్తులు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. మండల పశు వైద్యాధికారి డా.మణికుమార్ మాట్లాడుతూ.. పాడి పశువులకు చూడి పరీక్షలు నిర్వహించి, గర్భకోశ వ్యాధులున్న పశువులకు చికిత్సలు నిర్వహించినట్టు వివరించారు. ఎదలో ఉన్న పశువులకు కృత్రిమ గర్భధారణ చేపట్టామని, దూడలకు నట్టల మందులు, పాడి పశు వులకు మినిరల్ మిక్చర్ ప్యాకెట్లు అందజేసినట్టు తెలిపారు. శిబిరంలో 44 పశువులకు గర్భకోశ వ్యాధి 2 చికిత్సలు, సాధారణ చికిత్సలు, 17పశువులకు నట్టల నివారణ మందులు అందజేశారు. పాడి రైతులకు పాడి పశువుల యాజమాన్య పద్ధతులు, దూడల పోషణ, కృత్రిమ గర్భధారణ ప్రాముఖ్యత, సెక్స్ సార్టెడ్ సెమెన్ (ఖచ్చితంగా ఆడదూడ పుట్టే విధంగా అభివృద్ధి పరిచిన వీర్య నాళికలు) తదితర అంశాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ బస్వరాజ్, గోపాలమిత్ర రవీందర్, గౌస్, చాంద్ పాషా, రైతులు పాండు నాయక్, బార్యా నాయక్, గురుదాస్, జోదు, గర్దాస్, సుధార్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-పొతంగల్

మండల కేంద్రంలో సి.ఎస్.సి. హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో భవన, ఇతర నిర్మాణ కార్మికులకు ఉచిత ఆరోగ్య క్యాంపును బుధవారం నిర్వహించారు. సీబీసీ, బ్లడ్, లివర్, యూరిన్, లిపిడ్ ప్రొఫైల్, హెచ్ఐవి, విడిఆర్ఎల్ రకాల టెస్టులను ఉచితంగా నిర్వహించారు. కార్యక్రమంలో శశికాంత్, కాశిఫ్ ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ అందజేస్తున్న సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మండలంలోని మంగల్‌పహాడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన మండల ఉపాధ్యక్షులు ఇల్లెందుల రంజిత్ గౌడ్ (సన్నీ), కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు దేవకొండ సంతోష్, బూరెడి జయరాం, ఏరాజ్‌పల్లి సాయిలు, బుడ్డ లక్ష్మణ్, కాకి దశరథ్, రంగడి శ్రీనివాస్, బుడ్డ చిన్న గంగారాం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం నాయకులకు సన్మానం

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని జాన్కంపేట గ్రామ ముదిరాజ్ సంఘం మండల కమిటీకి నాయకులు సన్మానించారు. మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన్, మండల కార్యదర్శి సున్నం అశోక్, మండల సలహాదారు పెసరి ఆంజనేయులు కొత్తింటి అబ్బయ్య, సిరిగ లింగం మండల కార్యవర్గ సభ్యులకు ముదిరాజ్ కమిటీ అధ్యక్షులు నీలం దాసు, ఆకుల ముత్యం,గుడాల మారుతి, ఉపాధ్యక్షులు బోయిడి గోపి, ప్రధాన కార్యదర్శి కొత్తింటి నాగేష్.పోయిడి సాయిలు.భోజరాం,జాన్కంపేట్ కుల సంఘాల నాయకులు సన్మానించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఎండ్రియాల్ ప్రభుత్వ పాఠశాలలో పిడిఎఫ్‌గా పిటిఎఫ్‌గా విధులు నిర్వహించి ఈనెల 21న మృతి చెందిన రమణయ్య కుటుంబీకులకు రూ.33,000 ఆర్థిక సాయం బుధవారం అందజేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.సంగారెడ్డి, నర్సారెడ్డి, నీలం రాజు, రాజాగౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

నవతెలంగాణ-దోమకొండ

విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మండల ప్రత్యేక అధికారిణి జ్యోతి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని సీతరాంపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినిలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. నాణ్యమైన విద్య బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో విజయ్, ప్రిన్సిపాల్ మంగమ్మ, ఉపాధ్యాయులున్నారు.

డాటా ఎంట్రీలో పొరపాట్లు ఉండొద్దు

- డిఎల్‌పిఓ మధుకర్

నవతెలంగాణ-రెంజల్

డాటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లు ఉండొద్దని డిఎల్‌పిఓ మధుకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో డాటా ఎంట్రీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వేలో సూచించిన కోడ్‌లను తప్పులు లేకుండా ఎంట్రీ చేయాలని ఆయన అన్నారు. ఆయన వెంట ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎంపీవో రఫీ అహ్మద్, ఆర్.రవికుమార్, ఏఎస్ఓ సాయికృష్ణ, గ్రామ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

పేపర్‌మిల్లు జీపీని పరిశీలించిన డిఎల్పిఓ..



డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ

మండలంలోని పేపర్ మిల్లు గ్రామపంచాయతీ రికార్డులను డిఎల్పిఓ మధుకర్ పరిశీలించారు. పంచాయ తీకి సంబంధించిన రికార్డులను ఏ ప్పటికప్పుడు పూర్తి చేసు కోవాలని గ్రామ కార్యదర్శి జక్కు భాస్కర్ కు సూచించారు. సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ త్వరలో పూర్తి అయ్యే లా చూడాలన్నారు. డాటా ఎంట్రీ లో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్త పడాలని ఆయన అన్నారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి భాస్కర్ తదితరులు ఉన్నారు.

శనగ పంటకు ఎండు, పచ్చపురుగు తెగుళ్లు

- పంటలు పరిశీలించిన ఏవో రాజు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండలంలో సాగు చేసిన శనగ పంటను మద్నూర్ మండల వ్యవసాయ అధికారి రాజు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు తగు సలహాలు, సూచనలు అందజేశారు. శనగ పంటలో ముఖ్యంగా ఎండు తెగులు, పచ్చ పురుగును గమనించినట్టు ఏవో తెలిపారు. ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ అనే మందును 3 గ్రాములు లీటర్ నీటికి అనగా.. ఎకరాకు 500-600 గ్రాములు మొక్క మొదలు బాగా తడిచేలా బాగా పిచికారీ చేయా లని సూచించారు. అదేవిధంగా శనగ పచ్చ పురుగు నివారణకు ఏమమెక్టిన్ బెంజోట్ ఈఎం 1) అనే మందును ఎకరాకు 100 గ్రాములు పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డోంగ్లి మండల ఏఓ శివ కుమార్, మద్నూర్ ఏఈఓ సౌమ్య, రైతులు నాందేవ్, విఠల్, దత్తు తదితరులు పాల్గొన్నారు.



శనగ పంటను పరిశీలిస్తున్న ఏవో

రేపు బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారం

నవతెలంగాణ-నసురుల్లాబాద్

బీర్కూర్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారాన్ని శుక్రవారం బీర్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనంలో నిర్వహిస్తున్నట్టు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెరిక శ్రీనివాస్ తెలిపారు. బుధవారం నసురుల్లాబాద్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారం ఉత్సవానికి రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో సంస్థ చైర్మన్ కాసుల బాలరాజ్ హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్యామల శ్రీనివాస్, మాజీ జిల్లా కో ఆప్షన్ మెంబర్, మాజీ ఎంపిటిసి ఫోరం కన్వీనర్ కంది మల్లేష్, మహేష్ పటేల్, గిర్మయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

- ఎల్లారెడ్డి ఏడిఏ రత్న

నవతెలంగాణ-రామారెడ్డి

ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి రసాయన ఎరువులు, విత్తనాలను విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డి ఏడిఏ రత్న దుకాణదారులకు హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రామారెడ్డితో పాటు సదాశివనగర్ మండలాల్లోని రసాయన ఎరువుల, విత్తనాల విక్రయ కేంద్రాల దారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రత్న మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలను, ఎరువులను విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని, రైతులు కొనుగోలు చేసిన ప్రతి దానికి రసీదు కచ్చితంగా ఇవ్వాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్‌ను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సదాశివనగర్ ఏవో ప్రజాపతి, రామారెడ్డి ఏవో భాను శ్రీ, ఏఈఓ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ డీలర్లతో సమావేశం

నవతెలంగాణ-సోతంగల్

మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంఏవో నిషిత ఆధ్వర్యంలో పిఏసిఎస్, సిఇఓలు ప్రైవేట్ డీలర్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

మండల సమైక్య సమావేశం

నవతెలంగాణ-సదాశివనగర్

మండల సమాఖ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. సమావేశంలో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను చర్చించారు. ఈ సందర్భంగా ఏపీఎం రాజిరెడ్డి మాట్లాడుతూ.. బ్యాంకు లింకేజ్ టార్గెట్, అచీవ్‌మెంట్, శ్రీనిధి టార్గెట్ అచీవ్‌మెంట్ ఐబి కార్యక్రమాలు, ఎంటర్ప్రైజెస్, వ్యవసాయేతర కార్యక్రమాలు, డైరీ, ఫౌండ్రీపై చర్చించారు.

డిమాండ్లు పరిష్కరించాలి

- సర్వశిక్ష ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-లింగంపేట్/గాంధారి

తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు బుధవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మండల శాఖ ఆధ్వర్యంలో సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలని, తక్షణమే పేస్కేల్ అమలు చేయాలని, మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జిలు ధరించి, ప్రభుత్వం స్పందించి వెంటనే న్యాయం చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్‌యుఎస్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, మండల కోఆర్డినేటర్ స్వప్న, కంప్యూటర్ రాజు, గంగాధర్, విజయ్‌కుమార్, రాజు, సంతోష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధారి : మండల కేంద్రంలోని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన తెలిపారు. సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలని, తక్షణమే పేస్కేల్ అమలు చెయ్యాలని మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రసాద్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ రామారావు, సాయిలు, రాజు, షహీద్ పాల్గొన్నారు.



లింగంపేట్: మాట్లాడుతున్న సర్వశిక్ష ఉద్యోగులు

సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడి కుమార్తె వివాహానికి హాజరైన షబ్బీర్ అలీ



వివాహానికి హాజరైన షబ్బీర్ అలీ

నవతెలంగాణ- భిక్కనూర్

సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కుమార్తె వివాహానికి ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ షబ్బీర్ అలీ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, భిక్కనూర్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు భీమ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని మోటాట్‌పల్లి గ్రామంలో తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ అనిల్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులందరూ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో దాదాపు 25 గేదెలు, 8 ఆవులకు చికిత్స చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్ మాజీద్, నిజామాబాద్, తాడ్వాయి పశువైద్యాధికారి డాక్టర్ రమేష్, డిఎల్‌డిఏ సూపర్వైజర్ కృష్ణ, పాల కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

డాటా ఎంట్రీ 30 శాతం పూర్తి

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలో ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ 30శాతం పూర్తయినట్లు ఎంపీడీవో ప్రభాకర్‌చారి తెలిపారు. బుధవారం వరకు 3100 మంది కుటుంబాల డాటా ఎంట్రీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు.

నిజాంసాగర్ ఎస్ఐగా శివకుమార్

నవతెలంగాణ-నిజాంసాగర్



మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ సుధాకర్ కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గంభీరావుపేటలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై శివకుమార్ నిజాంసాగర్‌కు బదిలీ అయ్యారు. కాగా ఆయన బుధవారం బాధ్యతలు చేపట్టారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని శాంభవి హై స్కూల్ ఆధ్వర్యంలో నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను బుధవారం ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాల్కొండ ఎస్ఐ బి.నరేష్ పాల్గొని కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి విద్యార్థికి ఉండాలని తెలిపారు. పాధ్యాయులు విద్యార్థులకు సరికొత్త టెక్నాలజీలను కంప్యూటర్ ద్వారా నేర్పించాలని సూచించారు. మైనర్ విద్యార్థులు వాహనాలు నడపవద్దని తెలిపారు. పాఠశాల చైర్మన్ బొట్ల మధుసూదన్, కరెస్పాండెంట్ బొట్ల రవీన్ ప్రసాద్ తనకు కళాశాలలో పాఠాలు చెప్పిన గురువులని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం పాఠశాల చైర్మన్ కరెస్పాండెంట్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుకొని తమ పూర్వ విద్యార్థి ఎస్ఐ నరేష్‌లా ఉన్నత స్థానాలలో ఉండాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం ఎస్ఐకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. పాఠశాల విద్యార్థులతో ఎస్ఐ గౌరవ వందనం స్వీకరించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బొట్ల ఇంద్రాణి, వైస్ ప్రిన్సిపాల్ బొట్ల మంజుల,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

విద్యార్థులలో ప్రతిభను వెలికి తీయాలి

- జిల్లా యువజన క్రీడా శాఖ అధికారికి విన్నవించిన ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-కంఠేశ్వర్

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలో సీఎం కప్-2024 నిర్వహించి మారుమూల ప్రాంతాల విద్యార్థుల ప్రతిభను వెలికి తీయాలని జిల్లా యువజన క్రీడా శాఖ ఆఫీసర్‌ను కోరారు. బుధవారం జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ముత్తన్నకి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడలలో ఎదిగేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. అదేవిధంగా సీఎం కప్పు నిర్వహణకు ప్రభుత్వం ఆరు లక్షల బడ్జెట్ నుంచి పది లక్షల వరకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగం, క్రీడలు అభివృద్ధి చెందుతేనే రాష్ట్ర అభివృద్ధి ముందుకు సాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దినేష్, అనిల్, తదితర నాయకులు, పాల్గొన్నారు.

నేడు బాలికల కబడ్డీ జట్టు ఎంపిక

నవతెలంగాణ-ముప్కాల్

వచ్చే నెల డిసెంబర్ 7 నుండి 10 వరకు హైదరాబాద్‌లో జరిగే 71వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ ఛాంపియన్ షిప్ ఉమెన్స్ (బాలికల) పోటీలకు నిజామాబాద్ జిల్లా బాలికల కబడ్డీ జట్టు సెలక్షన్స్ గురువారం నిర్వహించనున్నట్టు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగాధర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సౌజన్యంతో ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షులు అంద్యాల లింగయ్య అధ్యక్షతన ఈ పోటీల సెలెక్షన్స్ కొనసాగుతాయని తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ముప్కాల్ మండల కేంద్రంలోని 'భూదేవి ఇండోర్ స్టేడియం'లో రిపోర్ట్ చేయాలని సూచించారు. పాల్గొనే క్రీడాకారులు తమ ఆధార్ కార్డు తప్పనిసరిగా అందజేయాలని, బరువు 75 కిలోల లోపు ఉండాలని తెలిపారు. క్రీడాకారులకు ఉచిత భోజన వసతి కల్పిస్తారని తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలనా- ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం మండలంలోని ప్రభుత్వ ప్రైవేట్ ఉన్నత పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు పునరుత్పాదక శక్తి వనరులు (రినివాబుల్ ఎనర్జీ రిసోర్సెస్) అనే అంశం పై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. వ్యాచారచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసి, గెలుపొందిన విద్యార్థుల పేర్లు జిల్లా విద్యాధికారికి పంపించినట్లు మండల విద్యాధికారి ఆంధ్రయ్య తెలిపారు. మొదటి 3 స్థానాల్లో వచ్చిన వారికి జిల్లా స్థాయి పోటీలకు పంపుతామని వివరించారు. ఈ వ్యాసరచన పోటీల్లో కమ్మర్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జె. శిరీష మొదటి స్థానం సాధించగా, చౌట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి. శ్రీమాన్య రెండవ స్థానంలో, ఎండీ సబ సాదియా మూడవ స్థానంలో నిలిచారు. కార్యక్రమంలో కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, కొనసముందర్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మధుపాల్, హాసకొత్తూర్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమార్, ఉపాధ్యాయులు. కస్తూర్బా ఉపాధ్యాయురాలు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

డాటా ఎంట్రీలో తప్పులు దొర్లకుండా చూడాలి

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయ గౌడ్



డాటాఎంట్రీని పరిశీలిస్తున్న అధికారి

నవతెలంగాణ కమ్మర్‌పల్లి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆన్ లైన్ డాటా ఎంట్రీలో కుటుంబ సభ్యుల వివరాల నమోదులో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా చేయాలనీ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ఆన్లైన్ డాటా ఎంట్రీ ని ఆయన పరిశీలించారు.సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) వివరాలను ఆన్ లైన్ చేయడంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త పడాలని డాటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. కుటుంబ సభ్యుల వివరాలను ఆన్ లైన్ నమోదు చేయించేటప్పుడు ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆన్ లైన్ చేసేటప్పుడు ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈనెల ఆఖరి వరకు ఆన్లైన్ పూర్తయ్యేలా డాటా ఎంట్రీని వేగవంతం చేయాలన్నారు. ఇప్పటివరకు ఆన్లైన్ చేసిన కుటుంబాల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆన్లైన్ చేస్తున్న ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, తహసిల్దార్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేయించిన ఘనత బీఆర్ఎస్ నాయకులది

- పథకాల అమలు, కార్యకర్తలపై దాడులు, అక్రమ కేసులపై చర్చకు సిద్ధమా?
- బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరిన డిసీసీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

గడిచిన 10 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ కార్యకర్తలపై, తమ వద్దకు సమస్యల గురించి వచ్చిన ప్రజలపై దాడులు చేయించిన ఘనత ప్రశాంత్ రెడ్డిదని మానాల మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తల పైన దాడులు చేయిస్తుందని విమర్శలు చేస్తున్నారని, బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు గాని వాగ్వాదాలకు గాని వెళ్లలేదని, అక్రమ కేసులు పెట్టలేదని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి గాని, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి గాని, నిజామాబాద్ రూరల్ బాజిరెడ్డి గోవర్ధన్ గాని ఎన్ని రకాలుగా ఎంతమందిపై అక్రమ కేసులు పెట్టారో, ఎంతమంది కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేయించారో తమ వద్ద జాబితా ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏ ఒక్క టీఆర్ఎస్ కార్యకర్తపై అక్రమ కేసులు గాని దాడులు జరగలేదని అన్నారు. వీటిపైన ఎప్పుడైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని మానాల బీఆర్ఎస్ నాయకులకు సవాల్ చేశారు. కాంగ్రెస్ నాయకులపై గాని పార్టీపై గాని విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని మానాల మోహన్ రెడ్డి హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న దీక్ష దివాస్ అనేది ఒక దొంగ దీక్ష అని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రావడానికి ముఖ్య కారణం ఎంతోమంది యువకులు ప్రాణాలు అర్పించడం అని తెలిపారు. సోనియా గాంధీ తెలంగాణ ప్రజల కష్టాలను చూసి ప్రజల కోరిక మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కానీ కేసీఆర్ చేసిన దొంగ దీక్ష వల్ల కాదని, కేసిఆర్ దీక్ష సమయంలో ఆసుపత్రిలో ఉన్నప్పుడు ఏమేమి తిన్నాడో ప్రజలందరికీ తెలుసునని, బీఆర్ఎస్ నాయకులు చేస్తున్నది దీక్ష దివస్ కాదని, దొంగ దీక్ష దివస్ అని మానాల మోహన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి ,రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు వేణు రాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్, మాజీ బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, జిల్లా ఫిషర్ మన్ చైర్మన్ శ్రీనివాస్, నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు సుభాష్ జాదవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నర్సింగ్ రావు, సాయికుమార్ పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ క్రీడా పోటీల జిల్లా జట్టుకు శిక్షణా శిబిరం



హ్యాండ్‌బాల్ శిక్షణలో పాల్గొన్న మహిళా జట్టు

నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 29వ తేదీ నుండి డిసెంబర్ 1 వరకు పట్టణంలో జరగబోయే 46వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ మహిళా హ్యాండ్ బాల్ క్రీడా పోటీల్లో పాల్గొనబోయే జిల్లా జట్టుకు శిక్షణ శిబిరం పట్టణంలో జావిద్‌భాయ్ మినీ స్టేడియంలో కొనసాగుతుంది. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ రాజశేఖర్, హవార్డ్ పార్క్ హై స్కూల్ డైరెక్టర్ బర్కుంట బాబురావు శిక్షణ శిబిరానికి విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ముఖ్యఅతిథిగా జిల్లా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులు తుమ్మల విద్యాసాగర్ రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్షులు గంగామోహన్ చక్రు, ప్రధాన కార్యదర్శి పింజా సురేందర్,. కోశాధికారి ఘట్టడి రాజేష్, నిజాంబాద్ జిల్లా హాకీ సంఘం ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ ,వ్యాయామ ఉపాధ్యాయులు సునీత, నాగేష్, శ్యామ్, మాధురి, సంతోష్ ఠాకూర్, చిన్నయ్య, నాగేష్ , సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు రాహుల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ విజేతలుగా గురుకుల విద్యార్థులు

ఈనెల 23 నుండి 24 వరకు మెదక్ జిల్లా మాసాయిపేటలో జరిగిన 9 వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ పోటీల బాలుర జట్టులో విష్ణు., నిహాల్. సాయిబాబు. ప్రణీత్. ప్రవీణ్. రోహిత్. లను ప్రథమ స్థానంలో నిలిచి విజయకేతనం ఎగురవేసినట్లు ప్రిన్సిపల్ పూర్ణచందర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా విష్ణు జాతీయ స్థాయికి ఎంపికయ్యాడని తెలిపారు వైస్ ప్రిన్సిపాల్ , వ్యాయామ ఉపాధ్యాయులు పి.డి బి. జ్ఞానేశ్వర్ పి. ఈ.టి కె.రాజేందర్ సాఫ్ట్ బాల్ కోచ్ నరేష్. పాఠశాల, కళాశాల బృందం, నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులను అభినందించారు.

రైతు సదస్సు విజయవంతం చేయాలి

- ముప్పగంగారెడ్డి



నవతెంగాణ-మోపాల్

రైతు సదస్సును విజయవంతం చేయాలని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 27 నుంచి 30 వరకు మహబూబాబాద్‌లో రైతు సదస్సు కార్యక్రమం నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. అలాగే నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

క్రమశిక్షణతో మంచి లక్షణాలు అలవర్చుకోవాలి

- మానవత సదన్‌ను సందర్శించిన జిల్లా విద్యాధికారి అశోక్



సదన్ విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో అశోక్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మానవత సదన్‌లో చదువుకొని మంచి ఉన్నత ఉద్యోగాలు పొందాలని, క్రమశిక్షణతో మంచి లక్షణాలు అలవర్చుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఘన్పూర్‌లో ఉన్న మానవత సదన్‌ను జిల్లా విద్యాధికారి అశోక్ సందర్శించారు. నూతనంగా విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మానవత సదన్‌ను మొదటి సారి సందర్శించి పిల్లలతో మాట్లాడి యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తరగతుల వారీగా పిల్లల నోట్స్‌ను పరిశీలించి పిల్లలతో ఇంగ్లీష్ రీడింగ్ చేయించారు. అనంతరం పిల్లల బోజన వివరాలను పిల్లలను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వంటగదిని, స్టాక్ రూమ్ పరిశీలించి వంట చేసిన ఆహారాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. బియ్యాన్ని, కిరణ సరకులు, కూరగాయల్ని స్టాక్ చేసిన విధానాన్ని చూసి మేను ప్రకారం తాజా కూరగాయలు, క్వాలిటీ కిరణ ఐటమ్స్, అందిస్తున్నందుకు టెండర్ దక్కించుకున్న వారిని అభినందించారు. పిల్లల రికార్డ్స్, హెల్త్ రికార్డ్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవత సదన్‌లో మొత్తం 149 మంది పిల్లల్లో బయట ఉన్నత విద్యకోసం 36 మంది పిల్లలు ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ నర్సింగ్, బీఎస్సీ హార్టికల్చర్ చేసేందుకు హైదరాబాద్, నిజామాబాద్, బాన్సువాడ, నిర్మల్, మహబూబాబాద్, వరంగల్‌లో చదువు తుండటం ఆనందంగా ఉందని అన్నారు. పిల్లల ఆరోగ్యం పాట్లా చాల జాగ్రత్తగా చూడాలని సిబ్బందికి సూచించారు. అధికారి సుధాకర్ రావు సదన్ పూర్తి వివరాలను విద్యాధికారి అశోక్‌కు వివరించారు. కార్యక్రమంలో సదన్ కేర్ టేకార్ అందే రమేష్, సంధ్యారాణి మంజుల సంధ్య, గంగమణి, సిబ్బంది పాల్గొన్నారు.

తొలగించిన ఎండీఎం కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

సీఐటీయూ నాయకుల వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఆర్మూర్ మండలం మగ్గిడి గ్రామంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను అక్రమంగా తొలగించారని సీఐటీయూ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేశ్ మాట్లాడుతూ.. మధ్యాహ్నం భోజన కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఒకపక్క బిల్లులూ రాక మరోవైపు నిత్యావసర సరుకులు ఆకాశాన్నంటుతున్న విద్యార్థులకు భోజనం వండి పెడుతున్నారన్నారు. ఇదంతా తెలిసికూడా సమస్య పరిష్కారం కోసం ప్రయత్నాలు చేయకుండా ఒంటెద్దు పోకడలు పోవడం సరికాదని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భూమన్న, మగ్గిడి మధ్యాహ్నా భోజన కార్మికులు సాయమ్మ, కాంత, ఎల్లుబై తదితరులు పాల్గొన్నారు.

క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలకు 'ఏ' గ్రేడు గుర్తింపు

- క్షత్రియ విద్యాసంస్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్



మాట్లాడుతున్న అల్జాపూర్ శ్రీనివాస్

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని చేపూర్ క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌కు ప్రతిష్టాత్మక నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (ఎన్ఎఎసి) నుంచి ఏ గ్రేడ్ గుర్తింపు లభించినట్టు క్షత్రియ విద్యా సంస్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దూరదృష్టి, నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామ్ కింకర్ పాండే మార్గదర్శకత్వంలో అధ్యాపకులు, సిబ్బంది, పరిపాలనా బృందం చేసిన సమిష్టి కృషి ఈ అద్భుతమైన విజయానికి అద్దం పడుతుంది. వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందించి విజయవంతంగా అమలు చేయడంలో, విద్యా ప్రమాణాలు నాణ్యతను మెరుగుపరచడంలో (ఎన్ఎఎసి) నిర్దేశించిన బెంచ్‌మార్కును చేరుకోవడంలో ప్రిన్సిపాల్ కీలక పాత్ర పోషించినట్టు తెలిపారు. ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ వేదప్రకాష్, శాఖాధిపతులు, టీచింగ్ సిబ్బంది, క్రైటీరియా ఇన్చార్జ్ అంకితభావం కృషిని అభినందించారు. అక్రిడిటేషన్ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, వనరుల సమీకరణ, రికార్డుల నిర్వహణలో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ స్ఫూర్తితో మరిన్ని అక్రిడిటేషన్లు సాధించాలని, స్వయం ప్రతిపత్తి) పొందే దిశగా ముందుకు సాగాలని అందరికీ మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఆడిటోరియంలో అభినందన సభ నిర్వహించారు. ప్రతిష్టాత్మక గుర్తింపు గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌కు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. పాఠ్యాంశాలు, బోధన-అభ్యాస ప్రక్రియలు, పరిశోధన, అభివృద్ధి, విద్యార్థుల సహాయ కార్యక్రమాలు, మౌలిక వసతులు, ఇతర ప్రమాణాల్లో కళాశాల గొప్ప పనితీరుకు ఇది నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఈ విజయాన్ని క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ 24 సంవత్సరాల చరిత్రలో గర్వించదగిన ఘట్టంగా అభివర్ణించారు. వైస్ చైర్మన్ అల్జాపూర్ లక్ష్మీనారాయణ, కోశాధికారి అల్జాపూర్ గంగాధర్, సెక్రటరీ అల్జాపూర్ దేవేందర్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.. ఈ అక్రిడిటేషన్ కేవలం సంస్థ విజయమే కాకుండా నాణ్యమైన విద్య అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న సిబ్బంది ప్రతిఒక్కరికి గుర్తింపుగా భావించాల్సిన విషయమని తెలిపారు. క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌క్కు లభించిన ఈ 'ఏ' గ్రేడ్ అక్రిడిటేషన్ రాబోయే గొప్ప విజయాలకు తొలి మెట్టుగా భావిస్తున్నామని అన్నారు. ఈ విజయోత్సవ సభలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నవీపేట్ శివారులో గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-నవీపేట్

మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయం సమీపంలో గల పెట్రోల్ బంకు వద్ద గుర్తుతెలియని సుమారు 45 నుండి 50 సంవత్సరాల వయసు గల వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై వినయ్ కుమార్ బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రంగురంగుల గీతల అంగి మరియు నలుపు పాయింట్ చొక్కా ధరించి ఉన్నాడని అన్నారు. వివరాలు తెలిసినవారు నవీపేట్ పోలీసులకు 8712659845 సమాచారం ఇవ్వాలని ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు.



ప్రధాని మోదీని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



పీఎం మోడినీ సన్మానిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రతినిధుల బృందం బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిశారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ని శాలువాతో సత్కరించారు. సమావే శంలో కీలకంగా రాష్ట్రంలో ప్రజా సమస్యలు, తెలంగాణలో పార్టీ భవిష్యత్తు రాబోయే స్థానిక ఎన్నికల గురించి చర్చించినట్టు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణ పై ఎమ్మెల్యేలకు, ఎంపీలకు దిశనిర్దేశం చేసినట్లు చెప్పారు. . తెలంగాణకు చెందిన 18 మంది బిజెపి ప్రతినిధులు ప్రధానమంత్రితో సమావేశం కావడం రాష్ట్ర అభివృద్ధికి, కీలకమైన ప్రాంతీయ సమస్యలను పరిష్కరించడంపై బిజెపి చిత్తశుద్ధిని తెలియజేస్తుందని తెలిపారు.

స్వగ్రామానికి చేరిన మృతదేహం

- ఇండియన్ ఎంబీసీ సహకారంతో

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని రాంపుర్ గ్రామానికి చెందిన గంట చిన్న ముత్తన్న(56) అనే కార్మికుడు గల్ఫ్‌లో ఆత్మహత్య చేసుకోగా మృతదేహాన్ని స్వగ్రామానికి రప్పించినట్టు ప్రవాసి సంక్షేమ సమితి అధ్యక్షులు కోటపాటి నరసింహనాయుడు బుధవారం తెలిపారు. కతర్ లో అరబిక్ వాల్ల ఇంట్లో డ్రైవర్‌గా పనిచేస్తుండగా యజమానితో గొడవ జరగడంతో పారిపోయి రెండు రోజులు స్నేహితుల దగ్గర ఉన్నాడని తెలిపారు. అనంతరం స్నేహితులతో యజమాని దగ్గరకు వెళ్తానని చెప్పి వెళ్లాడు. అనంతరం నవంబర్ 13న ఆత్మహత్య చేసుకున్నాడు.. అప్పటికే ఆ యజమాని కతర్ ఐడి కార్డ్ బ్లాక్ చేయడంతో మృతదేహాన్ని మార్చురీలో పెట్టారు. ఈ విషయాన్ని స్నేహితులు తెలంగాణ గల్ఫ్ సమితి అధ్యక్షుడు మైదం మధును కలిసి చెప్పారు. మృత దేహం పంపాలంటే 6000 రియల్ (లక్ష యాభై వేలు) వరకు ఖర్చు అవుతుందని, ఈ విషయాన్ని ఎంబసి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఐసిడబ్ల్యూఎఫ్ ఫండ్‌తో ఇండియాకి పంపించారు. హైదరాబాద్ ఎయిర్పోర్ట్ నుంచి స్వగ్రామం వరకు తెలంగాణ ప్రభుత్వం తరఫున ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించగా స్వగ్రామానికి పంపించారు.

క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం



విద్యార్థులకు సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని జన్నేపల్లి జెడ్పిహెచ్ఎస్ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 17 వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో 81 కిలోల విభాగంలో ద్వితీయ స్థానం సాధించిన ఎల్ పూర్ణానంద శిరీష్ నెట్ బాల్ పోటీలలో రాష్ట్రస్థాయిలో ఎన్నికైన విగ్నేశ్వర్‌లను గ్రామస్తులు, ఉపాధ్యాయ బృందం బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలని సూచించారు. వీడీసీ తరఫున పాఠశాల అభివృద్ధికి 5000 రూపాయలు, గ్రామ పెద్దలు వీరేందర్ క్రీడల అభివృద్ధికి 6000 రూపాయలు, చామంతి రాజు, గరీబ్ చెరో 2000 రూపాయలు అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరావు, మాజీ ఎంపిటిసి లక్ష్మణరావు, మాజీ ఉపసర్పంచ్ రాజు, వి డి సి సభ్యులు భూమన్న, నరేందర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ అశోక్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రోడ్డు సేఫ్టీపై శ్రీ చైతన్య విద్యార్థుల అవగాహనా ర్యాలీ



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వినాయక్ నగర్ శ్రీనగర్ కాలనీలో శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్ లో భాగంగా సేఫ్ ఇండియా నినాదంతో బుధవారం సీట్ బెల్ట్, హెల్మెట్ ప్రాముఖ్యతను, రోడ్డు సేఫ్టీ ప్రాముఖ్యతను ప్రజలకు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పట్టణ ఏసిపి, 4వ టౌన్ ఎస్ఐ శ్రీకాంత్, పాఠశాల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, జీఎం నాగేంద్ర, ఏజి ఎం సతీష్ రెడ్డి, ప్రిన్సిపాల్ రామకృష్ణ, డీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీధర్ సహకరించిన పోలీస్ శాఖకు అభినందనలు తెలిపారు.

మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అభివృద్ధికి పాటుపడాలి

- సోన్‌పేట్‌లో ఆడిట్

నవతెలంగాణ-మెండోర



మండలంలోని సోన్ పేట్ గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలను ఆడిట్ అధికారి నర్సింగ్ రావు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మత్సకారుల, మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఆడిట్ నిర్వహించి సంబంధిత పత్రాలను పరిశీలించారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పారిశ్రామిక అభివృద్ధి కమిటీ సభ్యుల సహాయంతో మత్స్యకారులు ముందుకు సాగాలని భవిష్యత్తులో మత్స్యకారుల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక అధ్యక్షులు సోన్ పేట్ నారాయణ, గంగాపుత్ర కార్యదర్శి తొపారం నరసయ్య , మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మత్స్య ప్రాథమిక సహకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

త్వరలో కాంపౌండ్ వాల్ నిర్మాణం

- బాన్సువాడ డిపో మేనేజర్ సరితా దేవి



ప్రయాణ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న మేనేజర్

నవతెలంగాణ-పిట్లం

ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో త్వరలో కాంపౌండ్‌వాల్ నిర్మించ తలపెట్టినట్టు బాన్సువాడ డిపో మేనేజర్ సరితా దేవి వెల్లడించారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్టిసి ప్రయాణ ప్రాంగణంలో ప్రైవేటు వాహనాలకు అనుమతులు లేకున్నప్పటికీ ఆటోలు, జీపులు ఇష్టారాజ్యాంగ బస్టాండ్ లోపలికి ప్రవేశిస్తున్నాయని అన్నారు. ప్రయాణ ప్రాంగణం ఆవరణ చుట్టుపక్కల కాలనీ వాసులు కొందరు ఆక్రమిస్తున్నారని తెలిపారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం నిమిత్తం సబ్ కలెక్టర్ కిరణ్మయిని కలిసి వివరించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఏఈ సూర్య, డిఈ శ్రీకాంత్, స్థానిక కంట్రోలర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మాజీ జడ్పీటీసీ, ఆయన కుమారుడు మృతి




నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి మాజీ జడ్పీటీసీ, మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన శివరాజ్ దేశాయ్, ఆయన కుమారుడు రాజు దేశాయ్ బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. కుటుంబ సభ్యులతో కారులో వెళ్లగా సంగారెడ్డి జిల్లా జోగిపేట్ వద్ద ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఆయనతో పాటు, కొడుకు కూడా మృతి చెందాడు. భార్య, కోడలికి గాయాలయ్యాయి. దీంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఈ విషాద వార్త తెలియగానే కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి హాస్పిటల్, పోలీస్ సిబ్బందితో మాట్లాడి తదుపరి కార్యక్రమాలకు సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు.

చిన్నవయసులో వివాహం.. ఆడపిల్లలకు అనారోగ్యం



- పలుచోట్ల బాల్య వివాహ విముక్తి ర్యాలీ

నవతెలంగాణ-విలేకరుల బృందం

చిన్నవయసులో వివాహం చేస్తే ఆడపిల్లలకు అనారోగ్యం సమస్యలు వస్తాయని పలువురు అన్నారు. బాల్య వివాహ విముక్తిలో భాగంగా పలుచోట్ల బాల్యవివాహాలపై అవగాహన ర్యాలీని బుధవారం నిర్వహించారు.

బోధన్ : భారత ప్రభుత్వం పిలుపు మేరకు బుధవారం బోధన్ పట్టణంలో మహిళ శిశుదివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బాల్య విముక్తి ర్యాలీని నిర్వహించారు. సందర్భంగా బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(జేసీ) విద్యార్థులచే బాల్య వివాహ విముక్తి భారతదేశం అనే నినాదంతో ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞ నిర్వహించారు. అలాగే విద్యార్థులకు బాల్యవిముక్తి కార్యక్రమంపై అవాగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మిషన్ సమన్వయ కర్త స్వప్న మాట్లాడుతూ.. చిన్న వయస్సులోనే వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. చిన్న వయస్సులోనే గర్భదాల్చడం వలన హెచ్.ఐ.వి, రక్తహీనత సోకడానికి, భగంధరమనే వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. బాలికలకు హెూదా, శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, వ్యక్తుల వేధింపులకు, సామాజికంగా విడిగా ఉండటం వంటి పరిస్థితులకు గురవుతున్నారని పేర్కొన్నారు. బాల్య వివాహాల చదువు ఆగిపోవడం, లేదా అర్థవంతమైన పనిలేకపోవడం వలన పేదరికాన్ని అనుభవిస్తున్నారని వాటిని అరికట్టాలని కోరారు. లేత వయస్సులో వివాహాలు జరగడం వల్ల కాన్పు కష్టం కావటం వల్ల ప్రసూతి మరణాలు, శిశుమరణాలు అధిక శాతంలో ఉన్నాయని వాటిని తగ్గించుకోవడం లక్ష్యం గా పెట్టుకోవాలని వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ఇన్చార్జి సీడీపీఓ రాధిక, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఆసియా, గోపి లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, అంగన్వాడీ టీచర్లు పుష్ప, శ్యామల, కళావతి, జమున, రాణి, హనిస్, అనిస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహనా సదస్సు..

వర్ని : మండలంలోని కొటయ్య క్యాంప్ కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలపై అంగన్వాడీ సూపర్‌వైజర్ వనజ, పాఠశాల ఉపాధ్యాయులు అవగాహనా సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వనజ మాట్లాడుతూ.. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తెలిపారు. అందుకు ప్రోత్సహించిన తల్లిదండ్రులైన, బంధువులైనా శిక్షకు అర్హులు అవుతారని అన్నారు. బాలికలకు 18 సంవత్సరాలు, బాలురలకు 21 సంవత్సరాలు నిండితేనే పెళ్లి చేయాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలని సూచించారు. బాలికలు కూడా చిన్న వయస్సులో పెళ్లి చేసుకుంటే ఎదుర్కొనే అనార్థాల గురించి అవగాహనా కల్పించారు. ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ బోధన్ డివిజన్ అధ్యక్షులు మంగ, చిల్డ్రన్ హెల్ప్ లైన్ బాబు, హెల్త్ ఏఎన్ఎం కృష్ణవేణి, కస్తూర్బా ఉపాధ్యాయురాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

కోటగిరి : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల వలన జరిగే నష్టాలను అంగన్వాడి సూపర్వైజర్ మనీ వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ గంగాధర్, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్ వివావ్ ముక్తి భారత్ అవగాహన ర్యాలీ

రెంజల్ : బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, ఈ వివాహాల వల్ల చిన్నారులకు త్వరగా వృద్ధాప్యం రావడంతో పాటు, అనేక రోగాల బారిన పడతారని ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య పేర్కొన్నారు. మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో బాల్యవివాహాలపై బాలికలకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామల, చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ ముజాహిద్, వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయులు స్వప్న, అంగన్వాడీ టీచర్లు సురేఖ, సుజాత, రాజ్యలక్ష్మి, పద్మ, రజిత, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలి

- ఎన్‌పిఆర్‌డి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు, వికలాంగులు

నవతెలంగాణ-వర్ని(రుద్రూర్)

తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ పెంచి ఇవ్వాలని ఎన్‌పిఆర్‌డి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి యేశాల గంగాధర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రూ.6000 పెన్షన్ ఇవ్వాలని అన్నారు. బ్యాక్‌లాక్ పోస్ట్ వేసి వికలాంగులకు ముందు అవకాశం ఇవ్వాలన్నారు. 28 లక్షల బీడీ కార్మికులకు, వికలాంగులకు రేషన్ కార్డులు, అంత్యోదయ కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

జిపి కార్మికుడికి పరామర్శ

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని పోసానిపేట్ గ్రామపంచాయతీ కార్మికుడు సోమవారం గ్రామపంచాయతీ పైప్‌లైన్ మరమ్మతు చేస్తూ గుంటలో పడటంతో ఎవరూ చూడకపోవడంతో మంగళవారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులు టెలిఫోన్ సిగ్నల్ ఆధారంగా గుర్తించటంతో అపస్మారక స్థితిలో ఉండటంతో కామారెడ్డి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. బుధవారం మాజీ సర్పంచ్ గిరెడ్డి మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ ఓబీసీ ఉపాధ్యక్షులు పల్లె ప్రశాంత్, గ్రామపంచాయతీ సిబ్బంది హైదరాబాద్‌లో ఆయనను పరామర్శించారు. మహేందర్‌రెడ్డి డిపిఓతో పాటు ఎంపీడీవో తిరుపతిరెడ్డికి సమాచారం అందించి, బాధితుడిని ఆదుకోవాలని సూచించారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అధికారులు తెలిపినట్లు ఆయన తెలిపారు.

27వ సారి రక్తదానం చేసిన జమీల్

- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న లక్ష్మీ (62) అనే మహిళకు రక్తం అవసరం కావడంతో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు, రెడ్‌క్రాస్ డివిజన్ సెక్రెటరీ ప్రభుత్వ ఉపాధ్యాయులు జమీల్ 27వ సారి రక్తదానం చేశారని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు బుధవారం తెలిపారు. 27వ సారి రక్తదానం చేసినందుకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు డాక్టర్ పుట్ల అనిల్‌కుమార్, సలహాదారులు వెంకటరమణలు, పాల్గొన్నారు.

పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతిని నిర్వహించాలి

- ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటీ అధ్యక్షులు భట్టు విఠల్

నవతెలంగాణ-కామారెడ్డి

మలిదశ తెలంగాణ పోరాట తొలి అమరుడు కీర్తిశేషులు పుట్టకొక్కుల పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతిని రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో గ్రామ గ్రామాన వర్ధంతి సమావేశాలను నిర్వహించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటీ అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో డిసెంబర్ 1న కూడలి వద్ద అమరవీరుల స్తూపం వద్ద ఉదయం 11 గంటలకు అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజుకు ఘనంగా నివాళు లర్పించాలని సూచించారు. కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీ, జెడ్పీటీసీలు మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, సంఘం అధ్యక్షులు హాజరై విజయవంతం చేయాలని సూచించారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉద్యోగ విరమణ



ప్రిన్సిపాల్ అఙ్మల్‌ఖాన్ దంపతులకు సన్మానం

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎండి అజ్మల్ ఖాన్ బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రిన్సిపాల్ ఎండి అస్మాల్ ఖాన్ కళాశాలకు వచ్చి దాదాపు 8 సంవత్సరాలు పూర్తిచేసుకుని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎనలేని సేవలను అందించారని తెలిపారు. కామారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా, డిఇసి మెంబర్‌గా ఇంటర్ విద్యా వ్యవస్థకు ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం, నిజామాబాద్ జిల్లా డిఐఈఓ రవికుమార్, ఉమ్మడి జిల్లా రిటైర్డ్ ఆర్ఐవోలుగా కొనసాగిన ఇంద్రకరణ్ నాగరాజు, ప్రస్తుతం పని చేస్తున్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలకు చెందిన ప్రిన్సిపాల్స్ ఎండి అజ్మల్ ఖాన్‌ను అభినందించి సన్మానించారు, ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం ప్రకాష్, లక్ష్మి, మల్లయ్య, చంద్రశేఖర్, సుధాకర్, చందు, రాజేందర్, హసీనా, నాగశేఖర్, రాజకుమార్, సునీత, గౌతమ్, రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

- ఎంపీడీవో శ్రీనివాస్

నవతెలంగాణ-జుక్కల్

వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల, అదేవిధంగా కౌలాస్ గ్రామంలోని ఎస్టి బాలుర ట్రైబల్ హాస్టల్‌ను సందర్శించారు. రికార్డుల నిర్వహణ, విద్యార్థినిల హాజరు పట్టిక, కిచెన్, వాష్‌రూమ్, శుభ్రంగా ఉంచుకోవాలని వసతిగృహ నిర్వహణ అధికారిని ఆదేశించారు. అనంతరం కౌలాస్ గ్రామంలోని ఎస్టీ వసతి గృహాన్ని సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన భోజనాలను విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం అందించాలని ఎంపీడీవో హాస్టల్ వార్డెన్‌కు ఆదేశించారు. ఎంపీవో మాట్లాడుతూ.. చదువుకొని మంచి మార్కులు సాధించి, ఉత్తమ ర్యాంకు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బాలికల హాస్టల్ వార్డెన్, కౌలాస్ హాస్టల్ వార్డెన్, తదితరులు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ ఎక్స్‌ప్లోజర్ టూర్



టూర్‌లో విద్యార్థులు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ధర్మరావుపేట్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఇండస్ట్రియల్ ఎక్స్ ప్లోజర్ టూర్ విద్యార్థులు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ ఆధ్వర్యంలో నిజామాబాద్‌లోని ఆనంద్ పాలిమర్స్ అనే కంపెనీని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హెచ్‌డీపీఈ పైపులు ఏ విధంగా తయారవుతాయి, వాటి క్వాలిటీని నిర్ణయించడానికి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ ఎలాంటి పరీక్షలను నిర్వహిస్తుందనే విషయాలను నేరుగా చూసి తెలుసుకున్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ క్లబ్ మెంటర్ కృష్ణకర్‌రావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బిఐఎస్ గుర్తించిన నాణ్యత ప్రమాణాలను పాటించే వస్తువులను వాడాలని ఐఎస్ఐ మార్కు కలిగే వస్తువులను బి.ఐ.ఎస్.కేర్ యాప్‌లో చూసి తెలుసుకొని వాడాలని సూచించారు. ఈ సందర్భంగా వస్తువుల నాణ్యత ప్రమాణాలను నేరుగా తెలుసుకోవడం మాకెంతో ఆనందాన్ని కలిగించిందని విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నిత్య, జీవలత, దయానంద్, జైపాల్‌రెడ్డి, విజయశ్రీ, కృష్ణకర్‌రావు, అన్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- డీఆర్డీవో సురేందర్

నవతెలంగాణ-సదాశివనగర్

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డీఆర్డీవో సురేందర్ అన్నారు. బుధవారం మండలంలోని పద్మాజివాడి గ్రామంలో మహిళలకు సంబంధించిన నాప్కిన్స్ తయారీ, మదర్ పౌల్ట్రీ, మోడీగాం గ్రామంలో గానుగ ద్వారా నూనె తయారీ కార్యక్రమాలను డీఆర్డీవో సురేందర్ పరిశీలించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు డోకూరు శోభ అధ్యక్షతన ఏపిఎం రాజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సమాఖ్య సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వ్యవసాయ ఇతర కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు.

వ్యాపార రంగంలో ముందుండాలని, మహిళలు వ్యాపారం చేస్తూ కోటీశ్వరులు కావాలని తెలిపా రు. మహిళలకు వివిధ కార్యక్రమాలపై ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం వకుల, ఏపీఎం రాజిరెడ్డి, వివిధ గ్రామ సంఘాలకు సంబంధించిన అధ్యక్షురాలు, సీసీలు గొర్రె రాములు, ధరణి ఆంజనేయులు, అబ్బ లింగం, నరేందర్‌రెడ్డి, కృష్ణంజలి, సౌజన్య, అకౌంటెంట్ రమేష్, సూపర్‌వైజర్ లత పాల్గొన్నారు.

న్యాయవాదిపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

- బాన్సువాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మూర్తి
- విధులు బహిష్కరించిన న్యాయవాదులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

న్యాయవాదిపై భౌతిక దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని బన్సువాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మూర్తి డిమాండ్ చేశారు. బుధవారం నిజామాబాద్ జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాది మహమ్మద్ ఖాసింపైన జరిగిన దాడికి నిరసనగా బాన్సువాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి కోర్టు ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాన్సువాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మూర్తి మాట్లాడుతూ.. న్యాయవాదులపై భౌతిక దాడి చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో న్యాయవాద ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణమూర్తి, న్యాయవాదులు, రమాకాంత్‌రావు, లక్ష్మారెడ్డి, మోహన్ రెడ్డి, రామ్‌రెడ్డి, ఖలీల్, హైమద్, మొగులయ్య, అయ్యాల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

పౌల్ట్రీఫారం షెడ్ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని ఖండేబల్లూర్ గ్రామంలో ఎంపీడీవో శ్రీనివాస్ పౌల్ట్రీ ఫారం షెడ్డు నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం యువతను ప్రోత్సహిస్తుందని, ప్రతి ఒక్కరూ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని యువత ఆర్థికంగా ఎదగాలన్నారు. మంచిమార్గాన్ని ఎంచుకొని కుటుంబ సభ్యులతో మంచిగా మెలగాలని తెలిపారు. చదువుకున్న వారందరికీ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదని బాధపడాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రతి ఒక్కరూ చదువుకుంటే తన సొంత ఆలోచనలతో ఎదగడానికి ఎంతో ప్రోత్సహిస్తుందన్నారు. ఎంఎస్ఓ, ఎంపీడీవో, వీపీఎస్, ఉపాధిహామీ ఈసీ, టిఏ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

బస్సులో నుంచి పడి మహిళకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-తాడ్వాయి

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలైన ఘటన బుధవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. చిట్యాల గ్రామానికి చెందిన గైని కంసవ్వ (53) తాడ్వాయి నుంచి కామారెడ్డికి వెళ్లడానికి ఎల్లారెడ్డి వైపు నుంచి కామారెడ్డికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎక్కింది. బస్సు 100 మీటర్లు ముందుకు కదలగా.. బస్సులో నుంచి ప్రమాదవశత్తు జారి కింద పడడంతో ఓ కాలుపై నుంచి బస్సు వెనుక చక్రాలు వెళ్లడంతో కాలు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 ద్వారా చికిత్స కోసం కామారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మహిళా కమిటీలో చేరేందుకు పోటీ

నవతెలంగాణ-గాంధారి

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమిల్ల అరుణ, కాంగ్రెస్ పార్టీ గాంధారి మండలాధ్యక్షురాలు వీరగంధపు వసుంధర ఆధ్వర్యంలో పిస్కల్ గుట్ట తండా చద్మల్ గ్రామంలో బుధవారం మహిళా కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాలలో మహిళా కమిటీలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

జోరుగా ధాన్యం కొనుగోళ్లు

- నాగిరెడ్డిపేట్ మండలంలోని రెండు సొసైటీల ద్వారా వరి ధాన్యం సేకరణ
- చివరి దశకు కొనుగోలు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలో ఖరీఫ్‌కు సంబంధించి వరి ధాన్యం సేకరణ రెండు సొసైటీల మధ్య జోరుగా కొనసాగింది. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన 22 రోజుల్లోనే దాదాపు 90శాతం ధాన్యం సేకరించారు. మండలంలోని మాల్‌తుమ్మెద, తాండూర్-కిచ్చన్నపేట్ రెండు సొసైటీల ద్వారా వారి ధాన్యాన్ని త్వరితగతిన సేకరించగలిగారు.



గోలి లింగాల్‌లో కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం లోడింగ్

మాల్ తుమ్మెద సొసైటీ ద్వారా రెండు లక్షల 96 వేల 790 బస్తాలను 1,18,716 క్వింటాళ్లను 1960 మంది రైతుల వద్ద నుంచి ధాన్యం తూకం వేసినట్లు సొసైటీ చైర్మన్ దుండిగల నరసింహులు తెలిపారు. అదేవిధంగా తాండూర్ కిచన్నపేట్ సొసైటీ ద్వారా రెండు లక్షల 89 వేల 589 బస్తాలను లక్ష 15 వేల ఎనభై మూడు క్వింటాళ్ల వరి ధాన్యం 1900 రైతుల వద్ద నుంచి సేకరించినట్టు సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి తెలిపారు. మొత్తం ఐదు లక్షల 86 వేల 379 బస్తాలకు గాను రెండు లక్షల 34 వేల 55 క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరించినట్టు వారు పేర్కొన్నారు. 90 శాతం వరి ధాన్యం సేకరించినట్టు తెలిపారు. వారం రోజుల్లో ధాన్యం సేకరణ మండల వ్యా ప్తంగా పూర్తవుబ తుందని వారు పేర్కొన్నారు.

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సహకారంతో..

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు రెండు సొసైటీలకు లారీల పంపకంలో చొరవ చూపి లారీలను త్వరితగతిన పంపడంతో ధాన్యం సేకరణ త్వరితగతిన జరిగింది. రైతులకు ఇబ్బందులు కాకుండా ధాన్యం కుప్పల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి లేకుండా త్వరితగతన సేకరించారు.

రైతుల సహకారంతోనే



మాల్‌తుమ్మెద సొసైటీ ద్వారా ధాన్యం సేకరణ రైతులు సహకారంతోనే త్వరితగతిన సేకరించగలిగాం. రైతులు సీరియల్ ప్రకారంగా ఎలాంటి గొడవ జరగకుండా ధాన్యం సేకరించే విధంగా సహకారం చేయడంతో ధాన్యాన్ని త్వరితగతిన స్వీకరించగలిగాం. రైతుల సహకారం ఉంటే సాధ్యం కానిది ఏది ఉండదు.

- మాల్‌తుమ్మెద సొసైటీ చైర్మన్ దుండిగల్ల నర్సింలు

22 రోజుల్లోనే 90శాతం ధాన్యాన్ని సేకరించాం



కేవలం 22 రోజుల్లోనే 90 శాతం ధాన్యాన్ని తాండూర్ కిచెన్నపేట్ సొసైటీ ద్వారా సేకరించగలిగాం. రైతులు ధాన్యాన్ని శుభ్రపరచి మ్యాచరు వచ్చేవిధంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావడంతో త్వరితగతిన ధాన్యాన్ని సేకరించగలిగాం. రైతులు సహకరించడంతోనే 90శాతం ధాన్యాన్ని కేవలం 22 రోజుల్లోనే సేకరించాం.

- తాండూర్ కిచెన్నపేట్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి